


ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

రీసర్వే తప్పుల దిద్దుబాటు



- నేటినుంచి రెవెన్యూ గ్రామ సభలు
- బాధితుల నుంచి అర్జీల స్వీకరణ
- 15 రోజుల్లో పరిష్కారానికి కృషి

గంగాధర నెల్లూరు మండలం కోటాగరం గ్రామానికి చెందిన ధనలక్ష్మి, లక్ష్మీపతిరెడ్డి దంపతులకు 2.15 ఎకరాల పొలముంది. ప్రస్తుతం మామిడి సాగు చేస్తున్నారు. రీసర్వే చేశాక ఐదు సెంట్ల భూమి తగ్గించి 2.10 ఎకరాలకే పట్టాదారు పాసు పుస్తకం జారీ చేశారు. ఈ 5 సెంట్ల భూమి నమోదు చేయాలని గ్రామ, మండల స్థాయి రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఆలకించలేదు.గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో ఇలాంటి బాధితులెందరో..

చిత్తూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): 'భూసర్వే అన్నారు. రికార్డుల్లో విస్తీర్ణం తగ్గించారు. హద్దులు మార్చేశారు. రైతుల మధ్య విభేదాలు సృష్టించారు' ...ఇదీ గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ఫలితం. వివాదాలు పరిష్కరించక పోగా.. మరింతగా పెరగడంతో న్యాయం చేయాలంటూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగేలా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యను గుర్తించి రీసర్వే తప్పుల దిద్దుబాటుకు అడుగులు వేస్తోంది.ఇందులో భాగంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తోంది. అక్టోబరు 22 నుంచి నవంబరు 15 వరకు ఈ సభల్ని నిర్వహిం చేందుకు సోమవారం జాయింట్ కలెక్టర్ విద్యాధరి షెడ్యూల్ విడుదల చేశారు.

జిల్లాల విభజనకు ముందు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తొలి పైలట్ గ్రామంగా గుడిపాల మండలం ముత్తకూరుపల్లెను ఎంపిక చేసి 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష' పేరుతో రీసర్వేను ప్రారంభించారు.

- జిల్లాలో రీసర్వే జరిగిన మండలాలు : 29
- రీసర్వే జరిగిన రెవెన్యూ గ్రామాలు : 329
- రీసర్వే చేసిన విస్తీర్ణం : 3,02,555ఎకరాలు
- మొత్తం ఎల్‌పీఎంల సంఖ్య : 3,25,897
- మొత్తం ఖాతాలు : 1,57,896

సుమారు వందేళ్ల తర్వాత సమగ్ర భూ సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రూపాయి ఖర్చు లేకుండానే సర్వే చేస్తామని, ఉచితంగా హద్దురాళ్ల నాటుతామని ప్రభుత్వం ప్రకటించింది. రీసర్వే కోసం ప్రత్యేకంగా ఓ డిప్యూటీ తహసీల్దార్‌ను కేటాయించి, పల్లెల్లో ఎలాంటి భూవివాదాలు లేకుండా చేయడమే లక్ష్యమని చెప్పినా.. రీసర్వే తర్వాత గ్రామాల్లో భూసమస్యలు మరింత పెరిగాయి.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2021 జనవరిలో భూరీసర్వే ప్రారంభించారు. ప్రస్తుతమున్న జిల్లాలోని 29 మండలాల్లోని 329 రెవెన్యూ గ్రామాల్లో విడతల వారీగా సర్వే పూర్తి చేశారు. 1,57,896 ఖాతాల్లోని 3,02,555 ఎకరాల్ని సర్వే చేశారు. సర్వే పూర్తయిన రైతులకు భూహక్కు పత్రాలను అందించారు. భూ విస్తీర్ణంలో తేడాలు, సర్వే నెంబర్లు కన్పించకపోవడం, 5 సెంట్ల నుంచి ఎకరాలకు ఎకరాలు భూహక్కు పత్రాల్లో మాయమవడం.. పట్టా భూములు ప్రభుత్వ భూములుగా మారిపోవడంతో రైతులు పలుచోట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే జరిగిన ప్రతి గ్రామంలోనూ భూవివాదాలు తీవ్రమయ్యాయి. రీసర్వే వద్దంటూ రైతులు ఆందోళనలూ చేశారు.

గ్రామ సభలకు బృందాల నియామకం

- వీడియోగ్రఫీ చేయాలి
- రెవెన్యూ రికార్డులను తీసుకువెళ్లాలి

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా భూరీసర్వే బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు రీసర్వే జరిగిన పల్లెల్లో గ్రామసభలు నిర్వహించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. మంగళవారం నుండి నవంబరు 15వ తేదీవరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. ఇందుకు బృందాలను నియమించారు. ఆర్ఎస్ డీటీ, మండల్ లెవల్ సర్వే అధికారి, వీఆర్వో, సర్వేయర్ అన్ని గ్రామాలకు వెళతారు. ఆర్వోఆర్, 22ఏ జాబితా, గ్రామ చిత్రాలు, భూసర్వేలో చేసిన మార్పులు - చేర్పులు పత్రాలను గ్రామసభలకు తీసుకొని వెళ్తారు. రీసర్వే సందర్భంగా బాధితులైన రైతుల నుంచి రీసర్వేలో గుర్తించిన రైతు భూమి వివరాలు, పట్టాదారు పాసుపుస్తకం వివరాలను సేకరిస్తారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అన్ని గ్రామ పంచాయతీలకు తప్పనిసరిగా వెళ్ళాలి. ఆర్ఎస్ డీటీ రోజూ గ్రామసభ పూర్తయిన తర్వాత నివేదికలను కలెక్టర్‌కు పంపాలి. మండల సర్వేయర్ గ్రామసభ రిజిస్టర్ నిర్వహించాలి. గ్రామ రెవెన్యూ అధికారులందరూ విధిగా గ్రామసభలకు హాజరు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. ముందస్తుగా గ్రామసభలు జరిగే తేదీ, స్థలం తదితర వివరాలను ముందస్తుగా రైతులకు తెలిసేవిధంగా ప్రచారం చేయాలని అందులో పేర్కొన్నారు.

● ప్రతి సోమవారం రీసర్వే ఫిర్యాదులే

గత ప్రభుత్వం హయాంలో స్పందన పేరుతో, ప్రస్తుతం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక పేరుతో ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డేలో భూసమస్యలపై అర్జీలే అధికంగా వస్తున్నాయి. ఈ భూసమస్యల్లో కూడా రీసర్వేలో జరిగిన తప్పుల గురించే అధిక ఫిర్యాదులు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో వీటిని సరిదిద్దేందుకు నేటినుంచి నవంబరు 15 వరకు గ్రామ సభల్ని నిర్వహించనున్నారు.వచ్చిన అర్జీలను పరిశీలించి 15 రోజుల్లో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

● 90,287మంది ముద్రతో హక్కుపత్రాలు

రీసర్వే జరిగిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లను పాతారు. రైతులకు భూహక్కు పత్రాలను పంపిణీ చేశారు. రాళ్ల మీద, భూహక్కు పత్రాల మీద అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫొటోలను ముద్రించి ఇచ్చారు. దీన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించినా ఖాతరు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. జగన్ ఫొటోలతో ఉన్న భూహక్కు పత్రాలను తొలగించి రాజముద్రతో కొత్తవాటిని అందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో జిల్లాలో రీసర్వే జరిగిన 329 గ్రామాల్లో 90,287 పుస్తకాల్ని పంపిణీ చేయగా.. వాటిని రద్దు చేసి కొత్త వాటిని పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

అరుదైన పుట్టగొడుగు



చిత్తూరు కల్చరల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): నారింజ రంగు పుట్టగొడుగు ఒకటి సోమవారం చిత్తూరు కలెక్టరేట్ సమీపంలోని రిజర్వు ఫారెస్ట్‌లో కన్పించింది. అమెరికాలోని దట్టమైన అడవుల్లో అక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కన్పించే ఈ మష్రూమ్ చిత్తూరులో కన్పించడం విశేషమని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు.

భక్తి ప్రపత్తులతో కర్వాచౌత్



చిత్తూరు కల్చరల్, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): చిత్తూరులోని మార్కెట్‌చౌక్, బజారువీధి, జెండామాను వీధుల్లో కర్వాచౌత్ పండుగ సందర్భంగా కోలాహలం నెలకొంది.ఈ ప్రాంతాల్లో నివసిస్తున్న మార్వాడీలు,రాజస్థానీయులతో పాటు ఉత్తరప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకు చెందిన వారు కర్వాచౌత్ పండుగను ఆదివారం భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. యేటా ఆశ్వయుజ మాసంలో తదియ నాడు తమ భర్తలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ దుర్గామాతకు మహిళలు ప్రత్యేక పూజలు చేస్తారు. రోజంతా ఉపవాసంతో ఉండి, రాత్రి నిండు చందమామను భర్తకు చూపించి సింధూరం పెడతారు. భర్త ఆశీర్వాదం తీసుకుని అమ్మవారి ప్రసాదాలు తినిపిస్తారు. ఆదివారం రాత్రి చిత్తూరులో వర్షం వచ్చే సూచనలు కన్పించడంతో రాత్రి 10గంటల వరకూ వేచి ఉండి చందమామ దర్శనమిచ్చాక పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా భర్తలు తమ భార్యలకు కానుకలందజేసి సంతోషంలో ముంచెత్తారు.



వేటగాళ్ల చేతిలో చిరుత హతం

బోడబండ్ల ఫారెస్టు బీట్‌లో ఘటన



వేటగాళ్ళ ఉచ్చుకు బలైన చిరుత

యాదమరి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వేటగాళ్ల చేతిలో ఓ చిరుత హతమైంది. యాదమరి మండలం బోడబండ్ల ఫారెస్టు బీట్‌లో నాలుగైదురోజుల క్రితం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. డీఎఫ్‌వో భరణి కథనం మేరకు.... తాళ్ళమడుగు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో దుర్వాసన వస్తుండడం గమనించి అటవీశాఖ అధికారులకు పశువుల కాపర్లు సమాచారం అందించారు. డీఎఫ్‌వోతో పాటు ఎఫ్ఆర్‌వో బాలకృష్ణారెడ్డి, ఎస్ఐ ఈశ్వర్, అటవీ శాఖ సిబ్బందితో కలసి వెళ్లి పరిశీలించగా ఐదేళ్ళ మగ చిరుత కళేబరం కన్పించింది.నాలుగైదు రోజుల క్రితమే ఆ చిరుత మరణించి వుంటుందని అంచనాకొచ్చారు.చిరుత కాళ్లు, దంతాలు లేకపోవడంతో వాటికోసం వేటగాళ్లు హతమార్చి వుంటారని భావిస్తున్నారు.చిరుతకు తలపైన బలమైన గాయమైవుండడం, కాలులోని ఎముక, ఛాతీలోని పక్కటెముకలు విరిగిపోయి వుండడం చూసి ఉచ్చులో పడిన చిరుతను వేటగాళ్లు కొట్టి చంపారన్న అంచనాకు వచ్చారు. తిరుపతి ఎస్వీ జూ వెటర్నరీ వైద్యుడు డాక్టర్ అరుణ్ చిరుతకు పోస్టుమార్టం నిర్వహించాక అక్కడే దహనం చేశారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో భరణి మాట్లాడుతూ చిరుతపులి మరణానికి గల కారణాలను పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్కడక్కడా వన్యప్రాణులను వేటాడేందుకు బిగించిన ఉచ్చులను, పంటపొలాలకు అమర్చిన విద్యుత్ తీగలను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా యాదమరి మండలంలోనే మూడేళ్ల క్రితం ఓ చిరుతను హతమార్చిన కేసులో నలుగురికి శిక్ష పడిన విషయం తెలిసిందే.



చిరుత కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీ,పోలీసు, వైద్యశాఖల అధికారులు





లోయలో పడ్డ చిరుత కళేబరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

లోయలో పడి చిరుత మృత్యువాత

సోమల, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): సోమల మండలం చిన్నఉప్పరపల్లె పంచాయతీ ఆవులపల్లె బీట్‌లోని చెరువు కోన లోయలో పడి ఓ చిరుతపులి మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. చిరుత పులి మృతి చెందిన ప్రదేశంలో దుర్వాసన వస్తుండడంతో అటవీ శాఖ అధికారులకు పశువుల కాపర్లు సమాచారం చేరవేశారు.చెరువుకోన వద్దకు చేరుకున్న డీఎఫ్‌వో భరణి, తిరుపతి జూపార్క్ వెటర్నరీ వైద్యుడు డాక్టర్ అరుణ్, సోమల ఏడీహెచ్ శ్రీనివాసులు నాయుడు, పశువైద్యాధికారి చందన ప్రియ ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎఫ్‌వో భరణి మాట్లాడుతూ చిరుత కళేబరం నుంచి సేకరించిన అవయవాలను తిరుపతి జూపార్క్ ల్యాబ్‌కు పంపుతున్నట్లు వివరించారు. కాగా ఏనుగుల మంద తరచూ ఈ చెరువు కోనలోనే వుంటూ మండలంలో సంచరించేవి.పుంగనూరు రేంజర్ శ్రీరాములు,చిన్నఉప్పరపల్లె వీఎస్ఎస్ చైర్మన్ రమణ, వీఆర్వో శివయ్య , అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు: మిర్యాలగూడ
OS. No. 84 of 2023
మధ్యన:-
1. చెరుకుపల్లి హనుమంతు
2.చెరుకుపల్లి మట్టమ్మ ...వాదులు
మరియు
1. ఎల్లే పుష్పరిణి, 2. హారిష్, 3.మున్సిపల్ కమిషనర్ ... ప్రతివాదులు
పైన తెలిపిన ప్రతివాదులు నెంబర్ 1. మరియు 2. అనువారు చిత్తూరు జిల్లా, నగరి వాస్తవ్యులు. మీరు ఇద్దరు పై దావాలో ప్రతివాది నెంబర్ 1 మరియు 2గా చేర్చబడినారు. కావున పైన తెలిపిన ప్రతివాదుల నెంబర్ 1 మరియు 2గా చేర్చబడిన ఎల్లే పుష్పరిణి W/o హారిష్ గారికి మరియు 2 హారిష్ తండ్రి తెలియదు. వీరిద్దరికి అనేక పర్యాయములు నోటీసు పంపించినప్పటికీ వారికి అందని కారణంగా ప్రతివాదుల నెంబర్ 1 మరియు 2లకు పేపర్ ప్రకటన ఇవ్వడం ద్వారా వారు ప్రత్యక్షముగా కానీ లేక పరోక్షముగా తమ న్యాయవాది ద్వారా కానీ ఏవిధమైన అభ్యంతరములు లేదా ఆక్షేపణలు గాని ఉన్నచో పై కోర్టులో తేదీ 18-12-2024 రోజున ఉ॥ 10.30 నిమిషములకు కోర్టుకు హాజరై అభ్యంతరములు తెలుపగలరు. లేని యెడల మీకు ఎటువంటి అభ్యంతరము లేదని కోర్టు వారు భావించి మీకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వగలరని ఈ ప్రకటన ద్వారా తెలియపరచనైనది.
// కోర్టు వారి అనుమతితో //
దుగ్గిరాజు శ్రీదేవి, న్యాయవాది, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, సెల్ : 9704782312

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



భరత్	-	కర్నూలు
ఎఆర్ మినీ	-	నంద్యాల
చాణిక్య	-	చిత్తూరు
శ్రీనివాస	-	ఎమ్మిగనూరు
ప్రతాప్ గ్రూప్	-	తిరుపతి
తాహెర్	-	కడప
పద్మావతి	-	పెనుగొండ
వెంకటేశ్వర	-	ఉరవకొండ

Contact: 9550740061

Sri Venkateswara Vedic University
TIRUPATI
(Sponsored by TTD and Recognised by UGC)
Alipiri - Chandragiri By-Pass Road, Tirupati - 517502
e-PROCUREMENT NOTICE INVITING TENDER
NIT No.03/SVVEDIC UNIVERSITY/TPT/2024-25
Tenders are invited for "Procurement of Dhoties with Upper to the traditional students studying at S.V.Vedic University,Tirupati for the year 2024-25".
Bid document downloading start date : 21-10-2024 from 5.00PM
Bid document downloading end date : 05-11-2024 upto 1.00PM
Technical bid opening date & time : 05-11-2024@ 04.00PM
Price bid opening date & time : 06-11-2024@ 04.00PM
Further details can be seen at e-procurement platform in www.apeprocurement.gov.in and in University web site www.svvediculniveristy.ac.in
Sd/- Registrar



బతుకు 'ఊయల'

అటు బండిపై టిఫిన్ అంగడి. ఇటు ఊయలలో బిడ్డ. బతుకు పనులు చూసుకుంటూ.. ఊయలలో ఏడిచే బిడ్డను సముదాయించేందుకు ఆ తల్లి పడుతున్న వేదన అక్కడి వారిని కదిలించింది. కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన నాగరాజు దంపతులు ఏడేళ్ల క్రితం తిరుపతికి వలసొచ్చారు. తిమ్మినాయుడు పాళెం రోడ్డు మలుపువద్ద ఉదయం, సాయంత్రం టిఫిన్ బండి పెట్టుకుంటున్నారు. దీని పక్కనే ఫ్లెక్సీ కోసం ఏర్పాటుచేసిన ఇనుపకమ్మీ, విద్యుత్ స్తంభానికి చీరతో ఊయల కట్టి రెండో కొడుకును పడుకోబెట్టి.. ఆడించుకుంటూ వ్యాపారం చేసుకుంటున్నారామె.

- తిరుపతి అర్బన్, ఆంధ్రజ్యోతి

నడిరోడ్డుపైనే 'సిట్టింగ్'

ఎక్కడా చోటే లేదన్నట్లు, నడిరోడ్డుపైనే సిట్టింగ్ వేశారు మందుబాబులు. తిరుపతి రూరల్ మంగళం పరిధిలోని తుడా క్వార్టర్స్‌కు వెళ్లే దారిలో సోమవారం మధ్యాహ్నం ఇలా మద్యం సీసాలు, స్నాక్స్ తెచ్చుకుని తాగడం మొదలు పెట్టారు. ఆ సమయంలో రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడ్డారు. ఒకరిద్దరు అడిగితే.. ఎదురుతిరిగారు. మందుబాబులతో గొడవ ఎందుకని వారు వెళ్లిపోయారు. ప్రతి రోజు ఇక్కడ మందుబాబుల వీరంగం ఉంటోందని, స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

- తిరుపతి అర్బన్, ఆంధ్రజ్యోతి



కలెక్టరేట్‌లో 'వర్మీకంపోస్టు'



తిరుపతి కలెక్టరేట్‌లో సోమవారం ఏర్పాటు చేసిన స్టాల్‌లో వర్మీ కంపోస్టు ప్యాకెట్లను విక్రయించారు. దీనిని పండ్లు, కూరగాయల మొక్కలకు ఎరువుగా వాడుకోవచ్చని ప్రజలు దీనిని ఆదరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ కోరారు. కరకంబాడీ పంచాయతీ నుంచి వర్మీ కంపోస్టును ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నామన్నారు. డీపీవో సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

- తిరుపతి(కలెక్టరేట్), ఆంధ్రజ్యోతి

అమ్మ..నాన్న.. తిరుమలా..!

● స్వామితో గొప్ప అనుబంధం నాది అంటున్న దర్శకుడు శ్రీను వైట్ల

'విశ్వం' సినిమా విజయానందాన్ని తిరుమల శ్రీనివాసుడితో పంచుకోవడానికి తిరుమలకు వచ్చారు దర్శకుడు శ్రీను వైట్ల. వెంకీ, దూకుడు, ఆగడు, బాద్‌షా, ఢీ, రెడీ, కింగ్, దుబాయ్ శీను.. వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేక స్థానం సంపాయించుకున్న ఆయనతో తిరుమలలో ఆంధ్రజ్యోతి ప్రతినిధి సంభాషణలోని ముఖ్యాంశాలు..

- తిరుమల, ఆంధ్రజ్యోతి



తిరుమల నా ఇల్లు అనిపిస్తుంది

నాకు ఊహ తెలియకముందు అమ్మానాన్నలు తిరుమలకు తీసుకువచ్చారు. పదిహేనేళ్ల వయసు నుంచీ నా తిరుమల ప్రయాణాలన్నీ నాకు గుర్తున్నాయి. నా సొంత ఇంటికి వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది ఇక్కడికి రాగానే. నాకు తెలిసి ప్రతి మనిషికి తిరుమలతో ప్రత్యేక అనుబంధం ఉంటుంది. నా పేరు కూడా శ్రీనివసే! ఇక్కడికి రాగానే ఇతర విషయాలన్నీ మరచిపోతాను. స్వామిని దర్శించుకోగానే ఒక పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. నా మనసు బాగాలేనపుడు తిరుమలకు వెళ్తే బావుండునని పిస్తుంది. నేను చేసే ప్రతి పనీ స్వామికి చెప్పి చేయడం అలవాటైపోయింది. నేను చేపట్టిన పని విజయవంతం కావాలని ప్రార్థిస్తుంటా. మనకేదన్నా కావాలన్నా, ఏదన్నా చెప్పుకోవాలన్నా తల్లిదండ్రులే గుర్తుకొస్తారు. నాకు శ్రీవేంకటేశ్వరస్వామి గుర్తుకొస్తాడు. ఆయనతోనే అన్నీ పంచుకుంటా.

స్వామికి థ్యాక్స్ చెప్పేందుకు వచ్చాం

ఇటీవల విడుదలైన 'విశ్వం' సినిమా మంచి విజయాన్ని సాధించింది. చాలా గ్యాప్ తర్వాత అత్యంత జాగ్రత్తగా తీసిన సినిమా విశ్వం. చాలా సంతోషంగా ఉంది. స్వామికి థ్యాంక్ చెప్పేందుకు వచ్చాం.

ప్రసాదాలు అద్భుతం

ప్రసాదాల విషయంలో గతంలో కొంత అసంతృప్తిగా అనిపించింది, ప్రస్తుతం చాలా బాగున్నాయ్. దర్శనం కాగానే ప్రసాదాలు తీసుకున్నా. అద్భుతంగా అనిపించింది.

మాటే మంత్రమైంది

'విశ్వం' విడుదలైన తర్వాత రివ్యూలు అటుఇటుగా వచ్చాయి. అవన్నీ వ్యక్తుల అభిప్రాయాలు. కానీ ప్రేక్షకుల నోటి మాట ఎంత బలంగా ప్రచారం అయిందంటే.. విడుదలైనప్పటి నుంచి కలెక్షను ఏమాత్రం తగ్గడం లేదు. అదనంగా మరో 300 థియేటర్లు పెరగడం అనేది మాములు విషయం కాదు. మంచి మాటే మంత్రంలా పనిచేసింది. మంచి సినిమాను శ్రీవేంకటేశ్వరస్వామే కాపాడారు. గోపిచంద్‌తో సహా పృధ్వీ, సునీల్, వెన్నల కిషోర్ అందరూ ఫర్ఫెక్ట్‌గా చేశారు.

తర్వాతి చిత్రం కామెడీనే

విశ్వం సినిమా హిట్ కావడానికి ప్రధాన కారణం కామెడీనే అంటున్నారు. నా నుంచి ఫుల్ లెంగ్త్ కామెడీ సినిమాలే ప్రేక్షకులు కోరుకుంటున్నారు. నా తర్వాతి చిత్రం ఫుల్ లెంగ్త్ కామెడీతోనే ఉంటుంది. అందరినీ మనసారా నవ్వించగలుగుతున్నానంటే అది నా అదృష్టం.

శ్రీవారి ఆలయానికి సమీపంలో ప్రయాణించిన హెలికాప్టర్



తిరుమల, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయానికి సమీపంలో సోమవారం ఓ హెలికాప్టర్ ప్రయాణించడం కలకలం సృష్టించింది. సాధారణంగా ఆలయ ఆగమ శాస్త్రం ప్రకారం గర్భాలయం పైభాగంలో విమానాల రాకపోకలుండకూడదు. అయితే కొద్ది నెలలుగా తిరుమల క్షేత్రం మీదుగా విమానాలు, హెలికాప్టర్లు ప్రయాణిస్తూనే ఉన్నాయి. దీనిపై ఇప్పటికే పలుమార్లు అర్చకులు, ఆగమ పండితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తిరుమలను నోఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని టీటీడీ గతంలో అనేకసార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అయితే నోఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించడం సాధ్యం కాదని కేంద్రమూ స్పష్టం చేసింది. కానీ భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని వీలైనంతవరకు తిరుమల క్షేత్రం మీదుగా విమానాలు, హెలికాప్టర్లు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటుంటారు. అయితే ఇటీవల తిరుమలపై విమానాలు ప్రయాణిస్తూనే ఉన్నాయి. తాజాగా సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో హెలికాఫ్టర్ భారీ శబ్దంతో ప్రయాణించడంతో మళ్లీ నో ఫ్లయింగ్ జోన్ అంశం తెరపైకి వచ్చింది. ఈ హెలికాప్టర్‌పై ఉన్న లోగోను పరిశీలిస్తే ఇండియన్ ఆర్మీకి సంబంధించినదిగా తెలుస్తోంది. దీంతో టీటీడీ అధికారులు మౌనంగా ఉండిపోయారు.

193కి 131 భూ సమస్యలే

● సమస్యల పరిష్కారానికి నిరసనలు, ఫిర్యాదులు

● పీజీఆర్ఎస్‌కు తరలి వచ్చిన జనం

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)'కు 193 అర్జీలు వచ్చాయి. వీటిలో 131 రెవెన్యూకు సంబంధించి భూ సమస్యలే ఉన్నాయి. ప్రతి అర్జీని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, సెప్షల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, నరసింహులు ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇక, ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ పలువురు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. మిగతా వారు అధికారులకు వినతిపత్రాలిచ్చారు.

విద్యాసంస్థల ఆవరణలో మద్యం షాపులు తొలగించండి

తిరుపతి నగరం ఎంఆర్‌పల్లె విద్యాసంస్థల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలు తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి కోరారు. ఎంఆర్‌పల్లి, సీతంరోడ్డు సమీపంలో నిబంధనలు ఉల్లంఘించి విద్యాసంస్థల సమీపంలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారన్నారు. దీనివల్ల విద్యార్థుల భద్రతకు ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనిపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, అశోక్, నరేంద్ర, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.





డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న 108 ఉద్యోగులు

జీతాల చెల్లింపుల్లో జాప్యం

ఏఈఎమ్ఎస్ సంస్థ 108 నిర్వహణ బాధ్యతలు చేపట్టాక ప్రతి నెలా జీతాల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని 108 ఉద్యోగులు, సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా జీతాలు చెల్లించలేదన్నారు. ఇలాగైతే కుటుంబాలను ఎలా పోషించాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు డీఎంహెచ్‌వో శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. నాలుగురోజులుగా ఏఈఎంఎస్ సంస్థ ఉద్యోగులకు ఒక ఇంక్రిమెంట్ మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. 108 సర్వీసులో ఉన్న ఉద్యోగులకు(ఎంటీటీ, పైలెట్) ఆరోగ్యశాఖ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. 8 గంటల పనివిధానాన్ని అమలు చేయాలన్నారు. ఇక 108 వాహనాలకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే నేటి నుంచి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా ప్రధాన కార్యదర్శి మునిరాజా, అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షుడు శ్యామ్, మహిళా నాయకురాలు శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమించిన ఈసీఎల్‌పై చర్యలు తీసుకోండి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న చిందేపల్లి గ్రామస్థులు

ఏర్పేడు మండలం చిందేపల్లికి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డును అక్రమంగా మూసివేసిన ఈసీఎల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని.. ఆ రోడ్డును తమకు వదిలిపెట్టాలని ఆ గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చిందేపల్లె గ్రామానికి పూర్వీకుల నుంచి పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి నుంచి రాచగున్నేరి పంచాయతీ ఛటర్జీ నగర్‌మీదుగా 40 అడుగుల రోడ్డు ఉందన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డును ఈసీఈఎల్ యాజమాన్యం మూసేసి తమను అడ్డుకుంటోందని, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని వాపోయారు. గ్రామస్థులు వెంకయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందిని పంచాయతీకి అనుసంధానించండి

గ్రామ పంచాయతీకి ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి అందులోని సిబ్బందిని పంచాయతీకి అనుసంధానం చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బరామయ్య, కిరణ్‌యాదవ్ తదితరులు కోరారు. కలెక్టరేట్ వద్ద వీరు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చినా.. పర్యవేక్షణ, నియంత్రణ లేకపోవడంతో గందరగోళం ఏర్పడిందన్నారు. చాలా పంచాయతీల్లో రెండు నుంచి 5 సచివాలయాలను ఏర్పాటు చేశారని, అవసరానికిమించి ఉద్యోగులు ఉన్నారన్నారు. అలా కాకుండా గ్రామపంచాయతీకి ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి, అక్కడి సిబ్బందిని పంచాయతీకి అనుసంధానం చేయాలన్నారు.



ముగిసిన టెట్

● చివరి రోజు అభ్యర్థులకు కష్టాలు

● 16 రోజులుగా 9 కేంద్రాల్లో పరీక్షలు



పరీక్ష కేంద్రం వెనుక ప్రవేశ మార్గం వద్ద అభ్యర్థులు

తిరుపతి విద్య, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 16 రోజులుగా సాగిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) సోమవారంతో ముగిసింది. జిల్లావ్యాప్తంగా 9 కేంద్రాల్లో ఈ నెల 3 నుంచి 21వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించారు. 36,759 మంది నమోదు చేసుకోగా 31,840 మంది హాజరయ్యారు. 4,919 మంది గైర్హాజరయ్యారు. సోమవారం జిల్లాలోని మూడు కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. నాగలాపురం శ్రీవెంకటపెరుమాళ్ ఇంజినీరింగ్ కళాశాల, రంగంపేట, రామిరెడ్డిపల్లెలోని అయాన్ డిజిటల్ జోన్, తిరుపతి చెర్లోపల్లిలోని అయాన్ డిజిటల్ జోన్ కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. 1,507 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 1,299 మంది పరీక్షలకు హాజరయ్యారు. 208 మంది గైర్హాజరయ్యారు.



పరీక్ష కేంద్రం ఎదుట ప్రధాన మార్గాలను మూసేయడంతో ఖాళీగా ఉన్న ప్రధాన ప్రవేశ మార్గాలు

అభ్యర్థులకు కష్టాలు

టెట్ పరీక్షల చివరి రోజున తిరుపతి చెర్లోపల్లి అయాన్ డిజిటల్ జోన్‌లో అభ్యర్థులకు కష్టాలు ఎదురయ్యాయి. అనంతపురం, కడప, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, కర్నూలు, నంద్యాల తదితర ప్రాంతాల నుంచి అభ్యర్థులు వచ్చారు. సెల్‌ఫోన్లు, బ్యాగ్‌లను భద్రపరిచేందుకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో అభ్యర్థులు రెండుచోట్ల క్యూలలో గంటలకొద్దీ వేచి ఉండాల్సి వచ్చింది. పరీక్ష కేంద్రంలోకి రెండు ప్రవేశ మార్గాలు ఉన్నప్పటికీ కేంద్ర వెనుకవైపున్న ఓ చిన్నపాటి మార్గంలోంచి ప్రవేశం కల్పించడంతో అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రంలో తాగునీరు పెట్టలేదని తెలిపారు. పరీక్ష జరుగుతున్న సమయంలో అధికారులు మైకులో సూచనలు చేయడం ఏకాగ్రతకు భంగం కలిగించిందని, సిబ్బంది తమపట్ల దురుసుగా వ్యవహరించారని ఆరోపించారు.

వైసీపీ ఎమ్మెల్సీ దందా కేసు విచారణ వేగవంతం

తిరుమల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను అధిక ధరకు విక్రయించిన కేసు విచారణ వేగవంతంగా జరుగుతోంది. వైసీపీ ఎమ్మెల్సీ జకియా ఖానం బెంగళూరుకు చెందిన భక్తులకు వీఐపీ బ్రేక్ దర్శనం చేయించిన ఘటన ఆదివారం వెలుగుచూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విజిలెన్స్ వింగ్ అధికారులు నివేదిక మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఏ1గా చంద్రశేఖర్, ఏ2గా జకియా ఖానం, ఏ3గా కృష్ణతేజను చేర్చారు. ఈక్రమంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈకేసులో ఇంకా ఎవరైనా ఉన్నారా, ఎమ్మెల్సీ సిఫార్సులపై ఇంకా ఏవైనా అక్రమాలు జరిగాయా, ఎంత కాలం నుంచి ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయనే అంశాలపై పోలీసులు గోప్యంగా విచారణ చేస్తున్నారు.

డీఎస్సీ శిక్షణ దరఖాస్తులకు గడువు పొడిగింపు

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్సీ విధానంలో ఇస్తున్న ఉచిత డీఎస్సీ శిక్షణ దరఖాస్తులకు ఈనెల 25వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారిత అధికారి చెన్నయ్య సోమవారం తెలిపారు. అభ్యర్థులు జ్ఞాన భూమి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

శ్రీసిటీలో ఇద్దరు కార్మికుల మధ్య ఘర్షణ

● ఒకరి మృతి



ముర్ము మృతదేహం

వరదయ్యపాలెం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): శ్రీసిటీ చెరివి గ్రామ సమీపంలో మద్యం మత్తులో ఇద్దరు కార్మికుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో జార్ఖండ్ రాష్ట్రం బత్వా గ్రామానికి చెందిన షికారీ ముర్ము(39) మృతి చెందాడు. శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు తెలిపిన ప్రకారం.. శ్రీసిటీ పరిధిలో చెరివికి సమీపంలో ఓ కంపెనీ నడుస్తోంది. దీని పక్కనే షెడ్లలో జార్ఖండ్, ఇతర ప్రాంతాలకు చెందిన కార్మికులు నివసిస్తుంటారు. ఈ షెడ్లలో నివసిస్తున్న కాంటాక్టు కార్మికుడు షికారి ముర్ము.. అక్కడే ఉన్న మరో కార్మికుడు విక్రమ్ ముర్ము తల్లిని దూషించాడు. దీనిపై అతడు షికారి ముర్ముతో ఆదివారం రాత్రి ఘర్షణ పడ్డాడు. ఇద్దరు తాగిన మైకంలో కిందపడ్డారు. విక్రమ్‌ముర్ము కొట్టిన దెబ్బలకు షికారి ముర్ము మృతి చెందాడు. సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ హరిప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

చిత్తూరు అర్బన్, అక్టోబరు 21: విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ అభిప్రాయపడ్డారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం చిత్తూరు పెరేడ్ మైదానంలో అమరవీరుల స్తూపం వద్ద పెరేడ్ నిర్వహించారు. అంతకు ముందు పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్జి భీమారావు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్న పోలీసులకు ప్రజల సహకారం ఉండాలని అభిలషించారు.కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ 1959 అక్టోబరు 21వ పోలీసు దళాలపై జరిగిన దురదృష్టకర సంఘటనను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలను స్మరించుకుంటున్నామన్నారు.ఎస్పీ మణికంఠ మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో పోలీసుశాఖ నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందించారు.ఏఆర్ ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీలు సాయినాథ్,ప్రభాకర్,పార్థసారధి, ఏఆర్ డీఎస్పీ ఇలియాస్ బాషా, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.





అమరవీరుల స్తూపానికి నివాళులు - అమరవీరుడి కుటుంబ సభ్యురాలిని సన్మానిస్తున్న జడ్జి భీమారావు - అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీసులు

ముగిసిన పల్లెపండుగ

● 1120 పనులకు ప్రారంభోత్సవాలు

చిత్తూరు సెంట్రల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ఈనెల 14వ తేదీన ప్రారంభమైన పల్లెపండుగ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. 700 పంచాయతీలకు గాను 497 పంచాయతీల్లో పల్లెపండుగ కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తంగా రూ.54.53 కోట్లతో 1120 పనులకు నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రారంభోత్సవాలు చేశారు.

బకాయి అడిగినందుకు వ్యాపారి తలపగలగొట్టారు

పుంగనూరు రూరల్, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): వస్త్ర దుకాణంలో అప్పుగా తీసుకెళ్లిన దుస్తులకు సంబంధించి బకాయి అడిగినందుకు కొందరు బట్టల వ్యాపారి తలపగలకొట్టి తీవ్రంగా గాయపరిచారు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. సీఐ కథనం మేరకు... పుంగనూరు పట్టణానికి చెందిన జావీద్‌బాషా బట్టలు దుకాణం నడుపుతున్నాడు. రెండునెలల క్రితం పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ అక్రమ్ దుస్తులు తీసుకెళ్లి డబ్బు బకాయి పడడంతో బాకీ డబ్బులు ఇవ్వాలని జావీద్ పలుమార్లు అడిగాడు. తననే డబ్బు అడుగుతావా అంటూ ఈనెల 16వ తేది అక్రమ్, అతడి కుటుంబీకులు వసీం, సయ్యద్, గౌస్‌పీర్‌లు దుకాణంలో ఉన్న జావీద్‌పై దాడి చేసి అతని తల పగలకొట్టడంతో గాయపడ్డాడు. అప్పటినుంచి పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది సోమవారం ఫిర్యాదు చేయడంతో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ముగిసిన టెట్ పరీక్షలు

చిత్తూరు సెంట్రల్, అక్టోబరు 21: జిల్లాలో ఈనెల 3న ప్రారంభమైన టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు (టెట్)- జూలై 2024 పరీక్షలు సోమవారంతో ముగిసినట్లు డీవైఈవో చంద్రశేఖర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు కేంద్రాలతో పాటు చెన్నైలోని రెండు కేంద్రాల్లో పరీక్షలు జరిగాయన్నారు. చివరి రో రోజున చెన్నైలోని ఒక్క సెంటర్‌లో కేవలం ఆరుగురికి పరీక్ష నిర్వహించగా, నలుగురు హాజరుకాగా ఇద్దరు గైర్హాజరైనట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 6,876 మంది అభ్యర్థులు పరీక్షలు రాయగా, 5,893 మంది అభ్యర్థుల కోసం చిత్తూరు జిల్లాలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేయగా, 983 మంది అభ్యర్థుల కోసం చెన్నైలో రెండు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

14 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో తేలికపాటి వర్షపాతం నమోదయ్యింది. మండలాలవారీగా సదుంలో 2.0, పెనుమూరులో 0.6, ఐరాలలో 25.2, చౌడేపల్లిలో 3.4, పుంగనూరులో 15.6, పెద్దపంజాణిలో 16.6, గంగవరంలో 7.4, చిత్తూరులో 2.4, పలమనేరులో 6.2, బైరెడ్డిపల్లిలో 4.6, వి.కోటలో 1.6, గుడిపాలలో 3.0, బంగారుపాళ్యంలో 7.4, శాంతిపురంలో 1.2 మి.మీ వర్షం కురిసింది.

పరిహారం పెంపు

చిత్తూరు సెంట్రల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వన్యప్రాణుల దాడిలో పంట, ప్రాణ నష్టం జరిగిన వారికి పరిహారం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పరిహారం పెంచాలని అటవీ శాఖాధికారులు గత సంవత్సరం చివరన సమర్పించిన నివేదికపై ప్రభుత్వం స్పందించింది. వన్యప్రాణుల దాడిలో మరణిస్తే గతంలో ఇస్తున్న రూ.5 లక్షల మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచారు. గాయపడినవారికి ఇస్తున్న రూ.75 వేల పరిహారం మొత్తాన్ని రూ.2 లక్షలు చేశారు. పాడి, చెరకు పంటకు ఎకరానికి రూ.6 వేల నుంచి రూ.12 వేలు, మామిడి, కొబ్బరి చెట్లకు రూ.1500 నుంచి రూ.2 వేలకు ప్రభుత్వం పెంచింది.

పీజీఆర్ఎస్‌కు 176 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ విద్యాధరి తదితరులు

చిత్తూరు అర్బన్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 176 అర్జీలు రాగా వాటిలో రెవెన్యూశాఖకు సంబంధించినవి 151వుండగా పోలీసు, వైద్యఆరోగ్య,విభిన్న ప్రతిభావంతులశాఖలు, డీఆర్‌డీఎ, డీసీహెచ్, ఐరాల ఎంపీడీవో, చిత్తూరు మున్సిపాలిటీ, సివిల్ సప్లయిస్ తదితర శాఖలకు సంబంధించి 25 అర్జీలు అందాయి. కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ విద్యాధరి, డీఆర్వో పుల్లయ్యలు వినతిపత్రాలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

● ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ (బాస్) పథకాన్ని పునరుద్ధరించాలని మాల మహానాడు ఐక్యవేదిక జిల్లా సంయుక్త కార్యదర్శి ధనరాజ్ విన్నవించారు. ● పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంల సర్వీసును రెగ్యులరైజ్ చేసి పదోన్నతులు కల్పించాలని ఏఎన్ఎంలు కోరారు. 2008లో ఉద్యోగాల్లో చేరిన తమకు ఇంత వరకూ వేతనాలను పెంచలేదన్నారు. ●శాంతిపురం మండలం రాళ్లబూదుగూరు పంచాయతీలో రజక కులానికి చెందిన బాలికను గర్భవతిని చేసిన వలంటీర్ వెంకటాచలంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి షణ్ముగం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ●పంచాయతీకో సచివాలయాన్ని ఏర్పాటు చేసి సచివాలయ సిబ్బందిని గ్రామ పంచాయతీకి అనుసంధానం చేయాలని సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కోకా ప్రకాష్‌నాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు చుక్కా ధనంజయయాదవ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి కోరారు.చాలా పంచాయతీల్లో రెండు నుంచి మూడు సచివాలయాలను ఏర్పాటుచేశారన్నారు. అవసరం కంటే మించి ఉద్యోగులున్నందున వారికిపని లేకుండా పోయిందన్నారు.గత ప్రభుత్వ హయంలో అనేక మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.

భర్తను తగుల బెట్టిన మహిళకు జీవితకాలం జైలు

పాలసముద్రం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని తన భర్తను హత్య చేసిన మహిళకు సోమవారం న్యాయమూర్తి జీవితకాలపు జైలు శిక్ష విధించారు.పాలసముద్రం మండలం నరసింహాపురానికి చెందిన దంపతులు గోవిందమ్మ,మునివేలు గ్రామానికి సమీపంలోని పొలాల్లో నివాసముండేవారు.తన వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే కోపంతో 2017వ సంవత్సరం అక్టోబరు 24న రాత్రి తాగిన మైకంలో పడివున్న భర్త మునివేలుపై గోవిందమ్మ కిరోసిన్, పెట్రోల్ కలిపి పోసి నిప్పుపెట్టింది.మంటలంటుకున్న మునివేలు కేకలు పెట్టగా సమీపంలో ఉన్న గ్రామస్తులు రావడంతో గోవిందమ్మ పరారైంది. దీంతో మునివేలును గ్రామస్థులు వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మునివేలు మృతి చెందాడు.ఈ కేసులో సోమవారం నిందితురాలికి చిత్తూరు 4వ అదనపు మెజిస్ట్రేట్ జీవితకాలం జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్‌ఐ భారతి తెలిపారు.



భర్తను పెట్రోల్ పోసి తగలబెట్టిన మహిళను జైలుకు తరలిస్తున్న పోలీసులు

పంటలపై కొనసాగిన గజదాడులు

కల్లూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం పాతెం పంచాయతీ కోటపల్లి వద్ద ఆదివారం రాత్రి పంటలపై ఏనుగుల దాడులు కొనసాగాయి. దీంతో మామిడిపంటకు అపారనష్టం వాటిల్లింది. సుమారు మూడు టన్నుల మామిడికాయలను ఏనుగులు తినేశాయి. అటవీ ప్రాంతానికి సమీపంలో కోటపల్లిలోని ఎం సుబ్రమణ్యంకు చెందిన మూడెకరాల మామిడితోట ఉంది. 20 రోజుల క్రితం ఇదే మామిచెట్లను ధ్వంసం చేసిన ఏనుగులు ఆదివారం రాత్రి మరోసారి మామిడితోటలోకి చేరుకున్నాయి.సుమారు మూడు టన్నుల మామిడికాయలు తినేశాయి. సుమారు 50 మామిడిచెట్లను ధ్వంసం చేశాయని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. సమీపంలోని రైతు వెంకట్రామయ్యకు చెందిన 4 మామిడి చెట్లు, కొబ్బరిచెట్లు, రైతు రఘుకు చెందిన రెండు మామిడిచెట్లను ఏనుగులు ధ్వంసం చేశాయి. ఏనుగులు ధ్వంసం చేసిన మామిడిచెట్లను ఎఫ్ఆర్‌ఓ ధామస్‌కుమార్, ఎఫ్ఎస్ఓ మహమ్మద్‌షఫి, ఎఫ్‌బీఓ మున్నా పరిశీలించారు.



ఏనుగులు దాడులతో విరిగిన మామిడిచెట్లు

రూ.10 నాణేలు చెల్లుతాయి... వినియోగించండి

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రూ.10 నాణేలు కొందరు చేస్తున్న పుకార్ల కారణంగా భయంతో వినియోగానికి ప్రజలు సందేహిస్తున్నారని, నిర్భయంగా వాటిని కరెన్సీ నోట్ల వలే వాడుకోవచ్చని ఇండియన్ బ్యాంకు డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్‌బీసీ మోహన్ తెలిపారు. సోమవారం ఇండియన్ బ్యాంకు గిరింపేట బ్రాంచ్ ఆవరణంలో ఖాతాదారుల సమావేశం జరిగింది. డీజడ్ఎం మాట్లాడుతూ రూ.10 నాణేన్ని అందరూ వద్దనకుండా వాడకం చేయవచ్చన్నారు. అన్ని ప్రాంతాల్లో చెల్లుబాటులో ఉందని స్పష్టం చేశారు. అనంతరం గిరింపేటలోని పలువురు వ్యాపారస్థులకు ఆయన రూ.10 కాయిన్లు కలిగిన కవర్లను అందజేశారు. కార్యక్రమంలో కొంగారెడ్డిపల్లి బ్రాంచ్ మేనేజర్ మురళీకృష్ణ నాయుడు, గిరింపేట బ్రాంచ్ మేనేజర్ సాయిరామ్, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాపారులకు రూ.10 నాణేల కవర్ అందజేస్తున్న ఇండియన్ బ్యాంకు జడ్ఎం మోహన్

పులి సంచారంపై వదంతులు

● అడవి కుక్కలంటున్న అటవీశాఖ

చౌడేపల్లె, అక్టోబర్ 21(ఆంధ్రజ్యోతి):చౌడేపల్లె మండలం కరణంవారిపల్లె సమీపంలో పులి సంచరిస్తోందన్న వదంతులు రావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. సోమవారం మామిడితోటలో పులి సంచరించినట్లు గ్రామస్తులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఎఫ్‌బీవో యువరాజ్, గార్డు రామయ్య సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, కాళ్ల గుర్తుల ఫొటోలు ఉన్నతాధికారులకు పంపగా అవి అడవి కుక్కల అడుగులని నిర్ధారించారు.అయినప్పటికీ ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా సంచరించరాదని జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.




పులి అడుగుల్లా ఉన్న అడవి కుక్కల అడుగులు- అడుగులను పరిశీలిస్తున్న అటవీశాఖ సిబ్బంది




జిల్లా ఫుట్‌బాల్, ఖోఖో జట్లలోని క్రీడాకారులు

జిల్లా ఫుట్‌బాల్, ఖోఖో జట్ల ఎంపిక

చిత్తూరు సెంట్రల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) క్రీడా మైదానంలో సోమవారం జిల్లా స్థాయి ఫుట్‌బాల్, ఖోఖో జట్లు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధికారి జె.వసంతవాణి తెలిపారు. పీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ బాబు ఆధ్వర్యంలో అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక చేయగా, గిరింపేట మున్సిపల్ స్కూల్ పీడీ శారద ఆధ్వర్యంలో అండర్-17 బాలబాలికల ఖోఖో జట్టు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన ఫుట్‌బాల్ జట్టు ఈనెల 25 నుంచి 27 వరకు హిందూపూర్‌లో జరిగే 68వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననుంది. ఖోఖో జట్టు నవంబరు 2 నుంచి 4వ తేదీ వరకు అనకాపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటుందని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ఫుట్‌బాల్ జట్టుకు పరిశీలకులుగా పీడీలు ప్రభాకర్, నరేష్, మదన్, శెల్వపాండ్యన్, మురళి వ్యవహరించారు. ఖోఖో జట్టుకు పీడీలు లోకేష్, సరిత, శారద వ్యవహరించారు.

డ్రిప్ పరికరాల మంజూరు కోసం ప్రాథమిక తనిఖీలు పూర్తిచేయాలి: కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): డ్రిప్ పరికరాల మంజూరు కోసం 10 రోజులు ప్రాథమిక తనిఖీలు పూర్తిచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బిందు, తుంపర్ల సేద్య పరికరాలను సబ్సిడీ ధరలకు అందించే విషయమై కంపెనీ ప్రతినిధులతో సమావేశం జరిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 26,193 హెక్టార్లకు గాను 25,972 మంది రైతులు డ్రిప్ ఇరిగేషన్ కోసం రిజిస్ట్రేషన్లు పూర్తిచేసుకున్నారని పేర్కొన్నారు. ప్రాథమిక తనిఖీలు పూర్తికాని పంటపొలాలను కంపెనీ ప్రతినిధులు గుర్తించి రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఉద్యానవన, ఏపీఎంఐపీ అధికారులు మధుసూదన్ రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఇసుకాసురులకు రూ.6.20 లక్షల జరిమానా

చౌడేపల్లె, అక్టోబరు 21: లద్దిగం చెరువులో ఇసుక తవ్వుతున్న వాహనాలకు రూ.6.20లక్షలు జరిమానా విధించినట్లు తహసీల్దార్ హనుమంతు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం లద్దిగం చెరువులో అక్రమంగా ఇసుక తవ్వుతున్న వాహనాలను గ్రామస్తులు అడుకోవడంతో 5 ఎక్స్‌కవేటర్లను, ఒక టిప్పర్‌ను సీజ్ చేశామన్నారు. కలెక్టర్ ఆదేశాలతో మొత్తం 6 వాహనాలకు రూ.6,19,999 జరిమానా విధించగా, వారు చలానా కట్టి తమకు సమర్పించినట్లు తెలిపారు.



లద్దిగం చెరువును పరిశీలిస్తున్న తహసీల్దార్ హనుమంతు

ఎర్రచందనం దుంగల స్వాధీనం

పలమనేరు, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు మండలం కాలువపల్లి సమీపంలో సోమవారం 12 ఎర్రచందనం దుంగలను వాహనంతోపాటు స్వాధీనం చేసుకొన్నట్లు సీఐ నరసింహరాజు తెలిపారు. పలమనేరు-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారిలో ఎర్రచందనం దుంగలతో ఒక ఇన్నోవా వాహనం ఉన్నట్లు సమాచారం రావడంతో ఎస్‌ఐ స్వర్ణతేజ కాలువపల్లి వద్దకు వెళ్లగా అప్పటికే దుండగులు వాహనాన్ని వదిలి పారిపోయారు. వాహనాని, అందులోని 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొన్నట్లు సీఐ తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పట్టుబడిన ఎర్రచందనం, వాహనం విలువ సుమారు రూ.25లక్షల మేర వుండవచ్చన్నారు.



ఎర్రచందనం దుంగలతో పోలీసులు

రాజగోపాల నాయుడికి నివాళులు



రాజగోపాల నాయుడికి నివాళులర్పిస్తున్న గల్లా దంపతులు

తవణంపల్లె, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, గల్లా అరుణకుమారి తండ్రి మాజీ ఎంపీ స్వర్గీయ పాటూరు రాజగోపాల్ నాయుడి వర్ధంతిని మండలంలోని దిగువమాఘం రాజన్న పార్కులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, అమరరాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వ్యవస్థాపక ఛైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు, ఆయన కుమార్తె డాక్టర్ రమాదేవి స్థానిక రాజన్న పార్కులో గల రాజగోపాల నాయుడి విగ్రహానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపి, మాజీ సర్పంచ్ కుమార్ నాయుడు, రాజన్న ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్, సురేష్, దిగువమాఘం గ్రామస్తులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

పుంగనూరు రూరల్, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి): పాఠశాలకు సరిగా రావడంలేదని, ఫీజు బకాయిలున్నట్లు యాజమాన్యం తల్లిదండ్రులకు చెప్పడంతో మనస్తాపానికి గురైన పదోతరగతి విద్యార్థి పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం పుంగనూరు మండలంలో చోటు చేసుకుంది. పుంగనూరు మండలం లక్ష్మీనాయక్ తాండాకు చెందిన ఓ విద్యార్థి పుంగనూరులోని ఓ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. ఆ విద్యార్థి సక్రమంగా పాఠశాలకు రాకపోవడంతో యజమాన్యం తల్లిదండ్రులను తీసుకురావాలని సూచించడంతో వారు వచ్చి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థి సక్రమంగా పాఠశాలకు రావడంలేదని, పదోతరగతి ఎలా ఉత్తీర్ణుడవుతాడని, ఫీజు బకాయి ఉన్నట్లు తెలిపారు. టీసీ ఇవ్వాలని వారు కోరగా పెండింగ్ ఫీజు చెల్లించాలని చెప్పారు. తాను పాఠశాలకు వెళ్లనని చెప్పడంతో విద్యార్థిని ఇంటికి తీసుకెళ్లగా అక్కడున్న పురుగులమందు తాగి స్పృహకోల్పోవడంతో గమనించిన తల్లిదండ్రులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం అతన్ని తిరుపతికి తరలించారు.


ప్రాణాలు తీసిన అక్రమ క్వారీయింగ్

● ఒకరి మృతి ● ఇద్దరికి తీవ్ర గాయాలు

కుప్పం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ క్వారీయింగ్ ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మరో ఇద్దరిని ఆస్పత్రిపాలు చేసింది. కుప్పం పురపాలక సంఘం పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటన ఒక రోజు ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితులు, స్థానికుల కథనం మేరకు...కుప్పం పురపాలక సంఘం పరిధిలోని శీగలపల్లె సమీపంలో గల పందిగుట్ట అనే చోట ఒకరకమైన గ్రానైట్ గుట్టలున్నాయి. గుడులకు, ఖరీదైన భవనాలకు అవసరమైన స్తంభాలు, శిల్పాలు వంటి నిర్మాణాలు చేయడానికి ఈ గుట్టలో ఉన్న రాతిని వినియోగిస్తుంటారు. చాలాకాలంనుంచి ఈ పందిగుట్టలో అక్రమంగా క్వారీయింగ్ జరుగుతోంది. గుట్టను పగులగొట్టి, బ్లాకులు తయారుచేసి స్థానికంగా ఉన్న ఒక కంపెనీకి తరలిస్తున్నారు. ఆ కంపెనీ ఈ గ్రానైట్ బండలను అవసరమైన సైజుల్లో కట్ చేసి, విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నట్లు తెలిసింది. శీగలపల్లెతోపాటు కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన కార్మికులు ఈ గుట్టలు పగులగొట్టి బ్లాకులు తయారుచేసే పనిలో ఉన్నారు. సాధారణంగా పెద్దపెద్ద బండల మధ్యలో గ్రిల్ చేసి వాటిలో పేలుడు పదార్థాలు ఉంచి బ్లాస్ట్ చేస్తారు. అప్పుడు బండలు విడివడి బ్లాకులు కొట్టడానికి అనువుగా ఉంటాయి.ఈ క్రమంలో ఆదివారం ఒక పెద్ద గుట్టలోని బండను పగులగొట్టడానికి పేలుడు పదార్థాలు ఉపయోగించారు. హఠాత్తుగా బండ రెండుమూడు ముక్కలుగా విడిపోయింది. గ్రిల్ చేసి పేలుడు పదార్థాలు పెడుతున్న కార్మికులు ఒక్కసారిగా పేలుడు జరిగి బండ విడిపోవడంతో పైనుంచి కిందికి ఎగిరిదూకారు. ఈ క్రమంలో గుడుపల్లె మండలం కమనపల్లెకు చెందిన కార్మికులు వేణుగోపాల్ (50), శ్రీనివాసులు, తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి చెందిన కుప్పుస్వామి తీవ్రంగా గాయపడ్డారు. కుప్పంలోని పీఈఎస్ ఆస్పత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించడంతో వేణుగోపాల్‌ను బెంగళూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు పీఈఎస్‌లో చికిత్స పొందుతున్నారు.



మృతుడు వేణుగోపాల్ (ఫైల్ ఫొటో)



బండ పగులగొట్టడానికి వాడిన పేలుడు పదార్థాలవల్ల ఏర్పడిన గుర్తులు

అనుమతిలేని క్వారీయింగ్‌తో ప్రాణాలకు ముప్పు

కుప్పం నియోజకవర్గంలో విచ్చలవిడిగా సాగుతున్న అనుమతిలేని క్వారీయింగ్ అక్రమార్కులకు కాసులు కురిపిస్తుండగా, కార్మికులకు ప్రాణాల మీదికి తెస్తోంది. బండలు పగులగొట్టే క్రమంలో అనుమతి లేకుండా వాడే పేలుడు పదార్థాలు ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ఎటువంటి రక్షణ చర్యలు లేని కార్మికులు ఈ పేలుడు సమయాల్లో గాయాలపాలై వికలాంగులు కావడమో లేదా ఏకంగా ప్రాణాలు కోల్పోవడమో తరచూ జరుగుతోంది. అయితే అక్రమ క్వారీలలో జరిగే ఈ ప్రమాదాలు బయటకు రాకుండా ఎక్కడికక్కడ యాజమాన్యాలు అణచివేస్తున్నాయి. ఇదే క్రమంలో శీగలపల్లె పందిగుట్టలో జరిగిన ప్రమాదం ఆదివారం జరగ్గా విషయాన్ని రహస్యంగా ఉంచారు. అయితే కమనపల్లెకు చెందిన కార్మికుడు వేణుగోపాల్ మృతి చెందడంతో ప్రమాదం బట్టబయలైంది. దీనిపై కుప్పం తహసీల్దారు చిట్టిబాబును వివరణ కోరగా, శీగలపల్లె సమీపంలోని పందిగుట్ట వద్ద క్వారీయింగ్‌కు అనుమతి లేదని చెప్పారు. ఆదివారం ఈ గుట్టవద్ద బండను పగులగొట్టే సమయంలో జరిగిన ప్రమాదంలో వేణుగోపాల్ అనే వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరు గాయాలపాలయ్యారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కాగా శీగలపల్లె సమీపంలో బండను పగులగొట్టే సమయంలో జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కుప్పం అర్బన్ సీఐ జీటీ నాయుడు చెప్పారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి -9703618708, 9030367786 9703618705, 9703618710 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
తిరుపతిలోని మున్సిపల్ ఆఫీస్ వెనుక గల పాయింట్ నందు ఆటో నడుపుటకు డ్రైవింగ్ లైసెన్స్ గల ఆటో డ్రైవర్ కావలెను. సంప్ర: 98494 45835.
AJT - 10874

WANTED
WANTED Accounts Assists. - B.Com / M.Com graduates with Tally & MS Offie to work at Auditor's office,Chittoor- M.Keasavulu Naidu, Auditor, Chittoor Cell : 94407 37757
AJT - 4513

PLOTS FOR SALE
పుత్తూరు గేటు దగ్గరలో అనలుసిసలైన పట్టా ప్లాట్స్ అనంబట్టు రోడ్డు, బాలాజీ నగర్ లో 4ప్లాట్స్ కలవు ఒక్కొక్క ప్లాటు వెడల్పు 21, పొడవు 67 అడుగులు ఒక అడుగు 1,000కి అమ్మబడును. పదమర వాకిలి. నో బ్రోకర్స్ డైరెక్ట్ ఓనర్స్. సంప్ర.94412 22050, 77027 69296
AJT - 200563

PLOTS FOR SALE
36 months EMI Plots for Sale. Near Yerpedu IIT, IISER & IT Hub, Final Approved & Spot Registration. RKC Developers : 88015 01376.
AJT - 4405

WANTED
Wanted Tele Callers/Marketing Officers / Team Leaders, Salary Rs. 20,000/- pm + Incentives upto Rs.25,000/-, RKC Group: 8801501376, 8801502343.
AJT - 4404

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, పిక్సింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 198452

CHANGE OF NAME
★ I, SHAIK AJEE BASHA S/o ANWAR BASHA born on 10.05.1994 residing at 15-2484 JAI NAGAR COLONY CHITTOOR, have changed my name to T A HAJEE BASHA vide affidavit dated 17/10/2024 at CHITTOOR AJH-28310

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పలమనేరు
కుప్పం/పుంగనూరు

ఏటిగడ్డను పట్టించుకోండి





పలమనేరు మండలం ఏటిగడ్డ గ్రామం, నీరులేని కౌండిన్య నదిలో ఏటిగడ్డ నుంచి ముసలిమడుగు గ్రామానికి వెళ్తున్న గ్రామస్తులు

పలమనేరు, అక్టోబరు 21 : పలమనేరు మండలం పెంగరగుంట పంచాయతీ ఏటిగడ్డ గ్రామ సమస్యను దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏటిగడ్డ గ్రామం పలమనేరు -గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారిలో ఉన్న ముసలిమడుగు గ్రామం వద్ద ప్రవహించే కౌండిన్య నదికి అవతలి వైపు ఉంది. ఈగ్రామంలో సుమారు 50 కుటుంబాలు యానాదులు కాగా మిగిలిన సుమారు 40 కుటుంబాలు వివిధ కులాలకు చెందిన వారు. కౌండిన్య నదిలో నీరు ప్రవహిస్తే వీరంతా కృష్ణాపురం గ్రామం వెళ్లి అక్కడినుంచి పలమనేరుకు రావాల్సి వుంటుంది. నీరు లేని సమయంలో మాత్రం వారు కౌండిన్యనది గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ఒక వేళ కౌండిన్యనదిలో నామమాత్రంగా నీరు వుంటే కౌండిన్య నదిపై నిర్మించిన చెక్‌డ్యాం మీదుగానే రాకపోకలు చేస్తుంటారు. విద్యార్థులు గ్రామస్తులు ప్రతిరోజు ఈ దారి సమస్య కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని దశాబ్దాలుగా వారు ముసలిమడుగు-ఏటిగడ్డిండ్లు గ్రామం మధ్య ప్రవహిస్తున్న కౌండిన్య నదిపై వంతెన నిర్మించాలని కోరుతున్నా పట్టించుకునే నాథుడేలేరు. ఎన్నికల సమయంలో వచ్చే రాజకీయనాయకులు వంతెన నిర్మిస్తామని గ్రామస్తులకు హామీలు గుప్పించి ఎన్నికలు పూర్తి కాగానే గ్రామం వైపు మరో ఐదేళ్ల తిరిగి చూడరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గతేడాది జనవరిలో ముసలి మడుగు గ్రామానికి వచ్చిన అప్పటి ఎమ్మెల్యే వెంకటేగౌడను ఏటిగడ్డ గ్రామస్తులు కలిసి తమ గ్రామానికి రాకపోకలు సాగించేందుకు అనువుగా కౌండిన్యనదిపై వంతెన నిర్మించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. వీరి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే వెంకటేగౌడ కౌండిన్యనదిపై తప్పక వంతెన నిర్మిస్తానని, ఏటిగడ్డ గ్రామ రహదారి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అయితే మరో ఏడాదిపాటు ఎమ్మెల్యే పదవిలో ఉన్నా వంతెన మాత్రం నిర్మించలేదు. దీంతో గ్రామస్తులు ఇప్పటికీ కౌండిన్య నది దాటి ముసలిమడుగుకు చేరుకొని అక్కడినుంచి పలమనేరుకు వస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి కౌండిన్య నదిపై వంతెన నిర్మించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తుందేమోనని ఎదురుచూస్తున్నారు.



చెక్‌డ్యాం పై నడుచుకుంటూ వెళ్తున్న ప్రజలు

మెనూ మేరకు నాణ్యమైన భోజనం పెట్టాలి : జడ్జి లిఖిత



పలమనేరులో మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న జడ్జి

పలమనేరు,అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెనూ మేరకు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించకపోతే చర్యలు తప్పవని పలమనేరు జూనియర్ సివిల్ జడ్జి లిఖిత హెచ్చరించారు. సోమవారం ఆమె స్థానిక న్యాయవాదులతో కలిసి పలమనేరులోని బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజ నాన్ని రుచిచూశారు. భోజన నాణ్యత సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జడ్జి లిఖిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో వంటగది పైకప్పు దెబ్బతిందని, వర్షపు నీరు వంటలో కలిసే ప్రమాదం ఉన్నందును వెంటనే వంటగది పైకప్పు మరమ్మతులు చేయించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఉర్దూ ఉన్నత పాఠశాలలో కోడిగుడ్డు కుర్మా సక్రమంగాలేదని, ఇలాంటి భోజనాన్ని విద్యార్థులకు అందించడం సరికాదన్నారు. మెనూ మేరకు నాణ్యంగా విద్యార్థులకు భోజనాలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మీపతి, ఎల్.భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజనాలబండ ఆలయ అభివృద్ధిపై సమావేశం



ఆలయ నిర్వహకులతో టీటీడీ అధికారులు

చౌడేపల్లె, అక్టోబర్21: సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ ఆలయ అభివృద్ధిపై టీటీడీ ఏఈవో మునికృష్ణారెడ్డి ఆలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సోమవారం ఆయన టీటీడీ అధికారులు, వేదపండితుల అడ్వైజర్ బృందంతో కలసి రాజనాలబండ ఆలయ సిబ్బంది, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధికి, ఆగమ శాస్త్రం ప్రకారం ఏలా చేయాలి అని వేదపండితుల అడ్వైజర్ బృందంచే సలహాలు సూచనలతో పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటి ఈవో శాంతకుమారి, సూపర్‌డింట్ నాగేంద్రప్రసాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రాహుల్, రాజేష్, వేదపండితులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కౌండిన్య నదినుంచి రైతులకు రక్షణ కల్పించాలి



ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

పలమనేరు, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు మండలం ముసలిమడుగు వద్ద కౌండిన్య నదినుంచి రైతులకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో రైతుసంఘం జిల్లా నాయకులు ఉమాపతినాయుడు, రైతులు ఏఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ముసలిమడుగు సమీపంలో కౌండిన్య నదిపై ఉన్న చెక్‌డ్యాం ఎత్తును పెంచడంతో వర్షాకాలంలో కౌండిన్య నది నీరు పొంగి కౌండిన్య నదికి ఇరువైపులా ఉన్న తమ పొలాలు కౌండిన్య ప్రవాహానికి గురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. కావున చెక్ డ్యాం వద్ద నీరు ఇరువైపులా ప్రవహించకుండా తగిన రివిట్‌మెంట్ నిర్మించి పంటలకు, పొలాలకు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం వారు ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

దళితులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

పలమనేరు, అక్టోబరు21 : పెద్దపంజాణి మండలం నడింపల్లిలో దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మానవ హక్కుల సంఘం, దళిత నాయకులు డీవీ మునిరత్నం, వివాడి గోవిందు, పార్థసారధి, మంజునాథ్, చంద్రకుమార్, శ్రీనివాసులు, అమరనారాయణ, శివన్న తది తరులు డిమాండు చేశారు. సోమవారం నడింపల్లిలో దాడులకు గురై పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని వారు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి జయంతి సందర్భంగా డప్పు కొట్టేందుకు రాలేదని వినోద్‌పై దాడిచేసి, అడ్డు వచ్చిన వినోద్ తండ్రిపై కూడా దాడికి పాల్పడ్డారని, దీంతో వారు గాయపడి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఉన్నతాధికారులు స్పందించి దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై సీబీఐ దర్యాప్తు చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నేతలు

చౌడేపల్లె, అక్టోబర్21: మండలంలోని లద్దిగం చెరువులో ఇసుక అక్రమ తవ్వకాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని బీజేపీ చౌడేపల్లె మండలాధ్యక్షులు కడియాల మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన బీజేపీ నాయకులతో కలసి లద్దిగం చెరువులో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలపైన సీబీఐ దర్యాప్తు చేపట్టాలని కోరారు. కలెక్టర్ స్పందించి చెరువును యధాస్థితి చేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రవీణ్‌కుమార్, ఆయుబ్‌ఖాన్, నరసింహులు, మఠంబాబు, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు విద్యార్థుల ప్రతిభకు పురస్కారం



పలమనేరు, అక్టోబరు21 : పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగిన భరత కళాఉత్సవంలో పాల్గొని ప్రతిభ కనబరచి ప్రశంసాపత్రాలు అందుకొన్నారు. వే ఫౌండేషన్ సంస్థ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇలవరసన్, మానస, శేషాద్రి తదితరులు పాల్గొని శివ తాండవం, భరత నాట్యం, కూచిపూడి నృత్యకళలను ప్రదర్శించారు. వారి ప్రతిభను గుర్తించి నిర్వాహకులు వీరికి ప్రశంసాపత్రాలు, మెడల్స్, జ్ఞాపికలు అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అధ్యాపకులు వీరిని అభినందించారు.

నంజంపేట హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



సోమల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) సోమల మండలం నంజంపేట హైస్కూల్ విద్యార్థులు ఆదివారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో ప్రతిభ చూపి ప్రోత్సాహక బహుమతులు స్వీకరించినట్లు హెచ్ఎం కుసుమాంబ తెలిపారు. సోమవారం హైస్కూల్‌లో నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్ మోహన్‌రెడ్డి, రాజేశ్, వసంతకుమారి, శ్రీదేవి, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం





రామకుప్పంలో సీసీ రోడ్ల పనులను ప్రారంభిస్తున్న సురేష్‌బాబు, ఏతూరులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

రామకుప్పం, అక్టోబరు 21: గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు తెలిపారు. సోమవారం రామకుప్పంలో సీసీరోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్‌కళ్యాణ్‌లు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మునస్వామి, పట్రనారాయణాచారి ఆనందరెడ్డి, నరసింహులు, ఆంజినేయరెడ్డి, చిన్నికృష్ణ, చలపతి, విశ్వనాథ్, వెంకటాచలం, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

పుంగనూరు రూరల్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తోందని పుంగనూరు మండల టీడీపీ అధ్యక్షుడు .జి.మాధవరెడ్డి పేర్కొన్నారు. పల్లె పండుగ- ప్రగతికి అండ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని బోనేపల్లె, ఏతూరు, నల్లగుట్లవల్లె గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లీలామాధవి,ఏపీవో శ్రీనివాసులు, కూటమి నాయకులు గంగాధర్, చైతన్యరాయల్, శ్రీనివాసులు, గంగులప్ప, బాలకృష్ణ, శ్రీనాథరెడ్డి, నారాయణస్వామి, రమణ, శంకర్‌రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమర వీరులకు ఘన నివాళి



సోమల బస్టాండ్‌లో పోలీసు అమరవీరుల దినోత్సవం

సోమల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో పలువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు పోలీసుల త్యాగాలను గుర్తుకు తెచ్చుకున్నారు. సోమల బస్టాండ్‌లో పోలీసులు, జూనియర్ కళాశాల విద్యార్థులు మానవహారం, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ శివశంకర, ప్రిన్సిపాల్ గంగాధరంనాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గౌతం, హెడ్‌కానిస్టేబుల్ దేవరాజులు, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల : రొంపిచెర్ల పోలీసుస్టేషన్ వద్ద పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారెడ్డి, హెచ్‌సీ బాలకృష్ణ, పోలీసులు పాల్గొన్నారు.

కృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి



తహసీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న ఆర్‌పీఎఫ్ నాయకులు

సదుం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): సదుం బస్టాండు కూడలిలో కృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సదుం రాయల్ పీపుల్ ఫ్రంట్ (ఆర్‌పీఎఫ్) సంఘం వారు తహసీల్దారు ఎస్.ఎం.హుస్సేన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అంతకుముందు వారు కల్లూరు రోడ్డులో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా తహసీల్దారు కార్యాలయానికి చేరుకుని తహసీల్దారుకు వినతిపత్రం అందించా రు. ఈ కార్యక్రమంలో పుంగనూ రు, తిరుపతి ఆర్‌పీఎఫ్ నాయకు లు నానబాలకుమార్, రాఘవ రాయల్, ఆనందరాయల్, స్థానిక నాయకులు కలికిరి హరిబాబు, సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, ఆర్మీ రమేశ్, మునస్వామి, కుమార, నాగరాజ, సీతారామయ్య, గౌరప్ప, రాజశేఖర్, ఆంజి, మునిశేఖర, సాయి పాల్గొన్నారు.

ఊరి గంగమ్మ కుంభాభిషేకం



కుప్పం,అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): కుప్పం 7వ వార్డు పరిధిలోని ఊరి గంగమ్మ కుంభాభిషేక మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తరించారు. కుప్పం మున్సిపల్ టీడీపీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, యూనిట్ ఇన్‌ఛార్జి మాణిక్యం, హి, రాజేశ్, కమల్, రమేశ్, మునిరత్నం, మంజునాథ్, గోపి పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



సదుం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మతిస్థిమితంలేని ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు సదుం పోలీసుస్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. కుటుంబీకుల కథనం మేరకు ... సదుం మండలం బూరగమంద పంచాయతీ రామాపురంవాసి మారిపాటి వెంకటరామయ్య కుమారుడు సోమశేఖర్ (48)కు బాల్యం నుంచే మతి స్థిమితం సరిగ్గా లేదు. ఈ నెల 19న ఇంటి నుంచి ఒంటరిగా బయటకు వెళ్లిన సోమశేఖర్, తిరిగి రాకపోవడంతో వెంకట రామయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసినవారు 9441642853 నెంబరు కు సమాచారం అందించాలని కోరారు.

కుప్పం ఆర్టీసీ డీఎంగా దినేశ్



కుప్పం,అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): కుప్పం ఆర్టీసీ డిపో మేనేజరుగా సోమవారం ఎం.దినేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఎన్ఎంయూఏ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎంయూఏ డిపో అధ్యక్షుడు ఎస్.మనస్వామి, కార్యదర్శి ఇ.జయపాల్, సంయుక్త కార్యదర్శి జి.మునెప్ప, ఎంసీ.నాయక్, ఎన్ఆర్.రాజా, ఎస్వీ.శ్రీనివాసులు, ఖలీల్, సీసీఎం.కుమార్, ఎం.కుమార్, సుభాన్, జేఎస్.నారాయణ, కె.విజయ్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కుప్పంరూరల్, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): అడవిబూదుగూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాగేశ్వరరావు ఉపాధ్యాయ దినోత్సవం నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుని ఆయనను అడవిబూదుగూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, ఇతర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్ కుమార్, రమేశ్‌బాబు, ప్రసన్నలక్ష్మి, సతీశ్, హేమలత, రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు గడువు పొడిగింపు

పలమనేరు,అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనేందుకు ఉన్న గడువును ప్రభుత్వం ఈనెల 25 వరకు పొడిగించిందని పలమనేరు సాంఘిక సంక్షేమ అధికారిణి హైమావతి తెలిపారు. మూడు నెలలపాటు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత బోధన, భోజన, వసతి ఇస్తున్నారు. గతంలో ఈనెల 21 వరకు మాత్రమే గడువు ఉండగా ప్రభుత్వం ఈనెల 25 వరకు పొడిగించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హైమావతి విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి రెవెన్యూ గ్రామ సభలు

గుడుపల్లె, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం నుంచి నవంబరు 19 వరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నటు తహసీల్దారు సీతారామ్ తెలిపారు. 22వ తేది తిమ్మనాయనపల్లె, 23వ తేది దిన్నెపల్లె, 24వ తేది అనగర్లపల్లె, 25న గోకార్లపల్లె, 26న గోకార్లపల్లె బిట్-2, 29న సోడిగానిపల్లె, 30న బెగ్గిలపల్లె, నవంబరు 5న సొన్నార్లనపల్లె, 6వ తేది మల్దేపల్లె, 7న నక్కనపల్లె, 8న గుండ్లసాగరం, 12న 115-శెట్టిపల్లె, 13న గుడుపల్లె, 14న కోటపల్లె, 15న కాకినాయనచిగర్లపల్లె, 16న నలగాంపల్లె, 19వ తేదిన ఇరిసిగానిపల్లె గ్రామాల్లో రెవెన్యూ సభలు జరుగుతామన్నారు. ప్రజలు తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

విలువలు అలవర్చుకోవాలి

పలమనేరు, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే విలువలను అలవరచుకోవాలని ప్రముఖ శతావధాని ఆముదాల మురళి పేర్కొన్నారు. సోమవారం స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థినులకు అమృతభారతి ఫౌండేషన్ వివేకానందుడి జీవితం-ఆదర్శాలు అనే పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆముదాల మురళి పాల్గొని ప్రసంగించారు. తిరుపతి రామకృష్ణ సేవాసమితి(పుదిపట్ల) వారు శానిటరీ న్యాప్‌కిన్స్‌ను కాల్చివేసే రెండు యంత్రాలను పాఠశాలకు అందించారు. సాహిత్యసాంస్కృతిక సేవాసమితి అధ్యక్షుడు తులసీనాథంనాయుడు, రామకృష్ణ, అచ్యుత్, అఖిల్, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయోడిన్‌పై అవగాహన

బైరెడ్డిపల్లె, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కమ్మనపల్లె కస్తూర్బా పాఠశాలలో సోమవారం పీహెచ్‌సీ సిబ్బంది అయోడిన్ గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఆహారంలో అయోడిన్ తక్కువైతే పిల్లల్లో బుద్ధి మాంద్యం, శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. అయోడిన్ వున్న ఉప్పును ఆహారంలో తీసుకోవాలని సూచించారు. అలాగే జంబుగుండ్లపల్లెలో తీర్థం పీహెచ్‌సీ సిబ్బంది వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసి సీజనల్‌వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్యవిద్యాధికారులు సావిత్రి, కాంతమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కల్లావారిపల్లెలో పశువైద్య శిబిరం

రొంపిచెర్ల, అక్టోబరు21:(ఆంధ్రజ్యోతి) : గానుగచింత పంచాయతీ కల్లావారిపల్లెలో సోమవారం డాక్టరు శ్రీధర్ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం జరిగింది. 120 పాడి ఆవులకు గర్భకోశ చికిత్సలు, పిడుదుల నివారణ, నట్టలనివారణ తదితర వ్యాధులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. సోమల, పులిచెర్ల, కల్లూరు పశువైద్యాధికారులు ఎం.చందనప్రియ, తబ్రీష్‌బాషా, మునిచంద్రలు పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏడీఏ శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ దేశవాళీ ఆవులు పెంచుకోవాలన్నారు. ఏపీఎల్‌డీఏ సుబ్బారావు, రైతులు, పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సీసీరోడ్డు, డ్రైనేజి పనులకు భూమి పూజ

బైరెడ్డిపల్లె, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): మండలంలోని బేలుపల్లెలో సోమవారం పల్లెపండుగ కార్యక్రమం జరిగింది సీసీ రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకుగాను జరిగిన భూమిపూజలో టీడీపీ మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు పాల్గొని ప్రారంభించారు. అనంతరం అయన అంగన్‌వాడీకేంద్రాన్ని సందర్శించి పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే కమ్మనపల్లెలో డ్రైనేజి పనులకు భూమిపూజ చేశారు. ఎంపీడీవో రాజేంద్రబాలాజీ, టీడీపీ నాయకులు అమరనాథరెడ్డి, నారాయణమొదలి, రామచంద్ర నాయుడు, నాగరాజు, పయణి, గోవిందస్వామి, సుబ్రమణ్యం రెడ్డి, విశ్వనాథ్, చలపతి, దాము, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

'అమ్మఒడి' వెంటనే చెల్లించాలి

పుంగనూరు రూరల్, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న అమ్మఒడి, విద్యాదీవెన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నేరవేర్చాల్సివుందన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన పథకాలను అమలు చేయాలని కోరారు. ప్రవేటు కళాశాలల్లో ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు రాయనిస్తామని బెదిరింపులు అధికంగా ఉన్నట్లు వివరించారు. సమావేశంలో విద్యార్థి సంఘనాయకులు ప్రవీణ్, మున్నా, సంజయ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

కుప్పం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కుప్పంలోని స్క్రుయిబర్ డైనమిక్స్ డైరీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం సోమవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థినులకు స్కాలర్ షిప్పుల నిమిత్తం రూ.50 వేలు చెక్కును పంపిణీ చేసింది. కార్యక్రమంలో మంజుశ్రీ చవాన్, పలివెల రాజా, ముఖేశ్ చవాన్, సుధాకర్, పునీత్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కల్వర్టుపై రాకపోకల పునరుద్ధరణ



సోమల మండలం పెద్దఉప్పరపల్లె సమీపంలో ఇటీవల భారీ వర్షాలకు గార్గేయనదిపై నిర్మించిన కల్వర్టు కొట్టుకుపోవడంతో సోమవారం తాత్కాలిక కల్వర్టును పూర్తిచేశారు. కల్వర్టు కొట్టుకుపోవడంతో మూడు రోజులపాటు బోనమంద, పేటూరు, చిన్నకమ్మపల్లె, దుర్గంకొండ, బసవపల్లె, ఎర్రగుంటలపల్లె తదితర గ్రామాలకు రాకపోకలు ఆగిపోయా యి. కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీ రాజ్ ఎస్ఈ శంకరనారాయణ ఇతర అధికారులు కల్వర్టు ప్రాంతాన్ని సందర్శించి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతి నాయుడు, టీడీపీ నాయకులు పనులను వేగవంతం చేసి సోమవారం రాకపోకలను పునరుద్ధరణ చేశారు. - సోమల

దారి మూసివేతపై ఫిర్యాదు



బైరెడ్డిపల్లె మండలంలోని కడపనత్తం - తిరుమలనాయనికుప్పం సమీపంలో పొలాలకు వెళ్లే దారిని కొందరు మూసివేశారని రైతులు సోమవారం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్నో ఏళ్లుగా వున్న ఈ దారిని కొందరు అకస్మాత్తుగా మూసివేయడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదనవ్యక్తం చేశారు. దీనిపై అధికారులు విచారణ జరిపి తమకు దారి సౌకర్యం కల్పించాలని రైతులు కోరారు. - బైరెడ్డిపల్లె

చిత్తూరు

జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

● ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషిచేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో లక్ష మందితో పార్టీ సభ్యత్వ నమోదు చేయించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తయిన వెంటనే నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు చూపేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తామని వివరించారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మేయర్ అముద, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్, నేతలు సుబ్రమణ్యం నాయుడు, బాలాజి, వసంత్ కుమార్, వెంకటేష్ యాదవ్, మోహన్‌రాజ్, శశికర్ బాబు తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరులో కంటైనర్ డిపో ఏర్పాటు చేయాలి

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా పండ్ల పరిశ్రమ ద్వారా ఎదురవుతున్న సమస్యలను సమాఖ్య ప్రతినిధులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వివరించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో సమాఖ్య కార్యదర్శి కట్టమంచి బాబి, బాబు రెడ్డి, అమర్‌నాథ్, తరుణ్, చంద్రబాబు, శ్రీధర్ తదితరులు కలెక్టర్‌ను కలిసినవారిలో ఉన్నారు. రానున్న సీజన్‌లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై వారు కలెక్టర్‌తో చర్చించారు. పండ్ల పరిశ్రమకు తక్కువ వడ్డీతో రుణాలిచ్చేలా బ్యాంకర్లకు సూచించాలని వారు కోరారు. త్వరలో పండ్ల పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని కలెక్టర్ హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో జేసీ విద్యాధరి, హార్టికల్చర్ డీడీ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జిల్లా పండ్ల పరిశ్రమల సంఘ ప్రతినిధులు

ఉత్సవ విగ్రహాలకు వైభవంగా ప్రాణ ప్రతిష్ఠ

చిత్తూరు కల్చరల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): నగరంలోని గుర్రప్పనాయుడు వీధి అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అర్చకులు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఉత్సవ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. కార్యక్రమాన్ని దినేష్‌కుమార్, రాజ్‌కుమార్‌ల ఉభయంతో ఆలయ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, మహాలక్ష్మి, ప్రాణ ప్రతిష్ఠ హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలైన గణపతి, కుమార స్వామి, అంకాల పరమేశ్వరి, దుర్గమ్మల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు.


ప్రత్యేక అలంకారంలో గణపతి, కుమార స్వామి, అంకాల పరమేశ్వరి, దుర్గమ్మల ఉత్సవ విగ్రహాలు

జిల్లా ఖోఖో అసోసియేషన్‌కు జీజేఎం ఫౌండేషన్ విరాళం

చిత్తూరు సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఖోఖో అసోసియేషన్‌కు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు గురజాల చెన్నకేశవులు నాయుడు సోమవారం రూ.50 వేలు విరాళం అందించారు. కాణిపాకం జిల్లా ఉన్నత పాఠశాలలో ఈ నెల 25 నుంచి 27 వరకు 43వ జూనియర్ జిల్లా స్థాయి ఖోఖో ఛాంపియన్‌షిప్-2024 పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల నిర్వహణ ఖర్చులకు విరాళం అందించిన చెన్నకేశవులు నాయుడును నిర్వాహకులు సన్మానించారు.


గురజాల చెన్నకేశవులు నాయుడును సన్మానిస్తున్న జిల్లా ఖోఖో అసోసియేషన్ సభ్యులు

అమర వీరుల త్యాగాలు అమూల్యం

నగరి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని సీఐ మహేశ్వర్ అన్నారు. అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పోలీసులతో కలసి అమర వీరులకు జోహార్లు చెబుతూ నగరిలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొంటూ విధి నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్న పోలీసుల ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, సూర్య కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


నగరిలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ, విద్యార్థులు

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే మురళీమోహన్


ఎర్రచేనులో సీసీరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

యాదమరి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గ్రామంలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ పల్లెపండుగ పేరుతో మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. మండలంలోని 155 కమ్మపల్లి, పత్రపల్లి, క్రిష్ణంపల్లి, నడిమూరు, 184 గొల్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో రూ.43 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణాలకు సోమవారం ఆయన భూమిపూజ, శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం యాదమరి-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బి.సుబ్రహ్మణ్యం నాయుడు, తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో వేణు, ఏపీవో బాల, మండల టీడీపీ అధ్యక్షుడు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, సర్పంచ్‌లు హేమయ్య నాయుడు, భగవతి, నాయకులు హేమగిరి, వల్లేరు అమర్‌నాథ్ నాయుడు, చిత్రా నాయుడు, గోపి గౌడ్, గుణశేఖర్, ధరణిప్రకాష్, అధికారులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

చిత్తూరు అర్బన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పాలసముద్రంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన జయప్రకాష్ భార్య రెడ్డి రాధకు ఎస్పీ మణికంఠ ఆర్థికసాయాన్ని అందించారు. కార్పస్‌ఫండ్ నుంచి రూ.లక్ష చెక్కును సోమవారం అందజేశారు. అలాగే పోలీసుశాఖ తరఫున రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ అందిస్తామని ఎస్పీ తెలిపారు.


రెడ్డి రాధకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ మణికంఠ

అయోడిన్ లోపంపై అవగాహన

విజయపురం, అక్టోబరు 21: మండలంలోని జగన్నాథపురం సచివాలయ పరిధిలో సోమవారం అయోడిన్ లోపంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అయోడిన్ లోపం వలన కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని వైద్యాధికారి సోమశేఖర్ సూచించారు. కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


జగన్నాథపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వైభవంగా పుష్కర కుంభాభిషేకం

విజయపురం, అక్టోబరు 21: మండలంలోని ఎం.అగరం దళితవాడలో సోమవారం శ్రీకృష్ణుడి ఆలయంలో పుష్కర కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయంలో దీపారాధన, కలశ స్థాపన, తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాన్ని పురోహితులు రామ్మూర్తిశర్మ నిర్వహించారు. మధ్యాహ్నం, రాత్రి అన్నదానం నిర్వహించారు. రాత్రి శ్రీకృష్ణుడిని పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో దాత పెమ్మసాని మునిశేఖర్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ నాయుడు, సర్పంచ్ సుధాకర్, నాయకులు బాలకృష్ణమ నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడు

శిథిలావస్థలో ఉన్న తాగునీటి ట్యాంకు కూల్చి వేత



పాలసముద్రం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆముదాల పంచాయతీ రంగాపురంలో శిథిలావస్థలో ఉన్న తాగునీటి ట్యాంకును సోమవారం పంచాయతీ అధికారుల సమక్షంలో జేసీబీ సాయంతో కూల్చివేశారు. ఇళ్ల మధ్య ఉన్న తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు కూలుతుందోనని సమీపంలో నివాసం ఉన్న గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. వారి విజ్ఞప్తి మేరకు ప్రమాదభరితంగా ఉన్న వాటర్ ట్యాంకును కూల్చి వేశారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఐరాల విద్యార్థి ప్రతిభ


విద్యార్థి రోహిత్‌తో హెచ్‌ఎం, పీడీ

ఐరాల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఐరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి రోహిత్ ప్రతిభ చూపినట్లు హెచ్‌ఎం కోమల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కర్నూలు జిల్లా నంద్యాలలోని గురురాజ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో రోహిత్ ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, మూడవస్థానంలో నిలిచి, కాంస్య పతకం సాధించినట్లు హెచ్‌ఎం చెప్పారు. విద్యార్థి రోహిత్‌ను, పీడీ దేవాను పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ చైర్మన్ మహబూబ్‌బాషా అభినందించారు.

గుక్కెడు నీళ్లు ఇవ్వండి సారూ...

● పి. కొత్తకోట విద్యార్థుల ఆవేదన

పూతలపట్టు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): తాగడానికి గుక్కెడు నీరిచ్చి పుణ్యం కట్టుకోండి సారూ అంటూ పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పి.కొత్తకోట ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు 70 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ తాగడానికి, మధ్యాహ్న భోజనానంతరం ప్లేట్లు, చేతులు కడుక్కొనేందుకు సైతం నీరు లేదు. విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ఆవరణలో వున్న బోరింగు మరమ్మతులకు గురై నెలలు గడుస్తున్నా మండల విద్యాశాఖాధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో విద్యార్థులు చిత్తూరు - తిరుపతి జాతీయ రహదారిలోని సర్వీసు రోడ్డు పక్కన వున్న బోరింగ్ వద్దకు నడిచి వచ్చి ప్లేట్లు, చేతులు కడుక్కొని వెళ్తున్నారు. ఎప్పుడూ వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రోడ్లో విద్యార్థులు ఇలా బోరింగ్ వద్దకు వచ్చి వెళ్తుంటే జరగరాని సంఘటనలు ఏవైనా జరిగితే బాధ్యులెవరని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మండల విద్యాశాఖాధికారులు పి.కొత్తకోట విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


మరమ్మతులకు గురైన బోరింగు - రోడ్డుపై బోరింగు వద్ద ప్లేట్లు కడుక్కుంటున్న విద్యార్థులు

అత్యాచారానికి పాల్పడ్డ

వలంటీర్‌ను కఠినంగా శిక్షించాలి

చిత్తూరు సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రజక బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ వలంటీర్‌ను కఠినంగా శిక్షించాలని రజక సమాఖ్య సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షణ్ముగం డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతిపురం మండలానికి చెందిన 12 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ వలంటీర్ వెంకటాచలాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీన బాలికకు కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు కుప్పంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా, డాక్టర్లు పరీక్షించి ఆమె ప్రస్తుతం 8 నెలల గర్భవతిగా నిర్ధారించారన్నారు. బాలికను విచారించగా ఈ ఘాతుకానికి పాల్పడింది వలంటీర్ వెంకటాచలం అని చెప్పిందన్నారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళితే రూ.3 లక్షలు ఇస్తామని, తీసుకుని ఊరువదలి వెళ్లాలని చెప్పారన్నారు. దిక్కుతోచని స్థితిలో బాలిక తల్లిదండ్రులు రజక సంఘ నాయకులను సంప్రదించారని వివరించారు. వెంటనే ఈ విషయాన్ని కుప్పం డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని, నిందితునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి బాధిత కుటుంబానికి తక్షణం రూ.45 వేల ఆర్థికసాయం, ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. పోలీసులు ఈ కేసును వేగవంతం చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

చప్పగా సాగిన మండలమీట్

● నామ మాత్రంగా హాజరైన ప్రజాప్రతినిధులు
● ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు

పూతలపట్టు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పూతలపట్టు ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం చప్పగా సాగింది. అధికారులు అంతంత మాత్రంగా హాజరవ్వడంతో ఎన్నడూ లేనివిధంగా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఉదయం 10.40 గంటలకు ప్రారంభమైంది. స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ సమావేశానికి హాజరవుతారని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎక్కువమంది హాజరయ్యారు. కానీ ఆయన హాజరుకారని తెలియడంతో సమావేశానికి విచ్చేసిన కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటి దారి పట్టారు. కొన్నిశాఖలకు అధికారులు హాజరుకాకపోవడంతో సమావేశం చప్పగా సాగింది. ఎంపీడీవో నాగరాజు, జడ్పీటీసీ దేవిక, ఎంపీపీ కుమారి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ మురళి, ద్వారకనాథ రెడ్డిలు స్టేజిపైన ఉండడంతో వైసీపీ సమావేశంలాగా ఉందని పలువురు సభ్యులు గుసగుసలాడారు. సర్వసభ్య సమావేశం పూర్తయ్యేంతవరకు ఉండి సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు సక్రమంగా హాజరుకాకపోవడంతో ఈ సమావేశానికి ఎందుకొచ్చామా అంటూ కొంతమంది లోలోన మదనపడ్డారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగరాజు, ఖాళీగా వున్న కుర్చీలు

సంక్షిప్తంగా..

జిల్లా ట్రాన్స్‌కో కార్యాలయ ఏవో బాధ్యతల స్వీకరణ

చిత్తూరు సిటీ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా ట్రాన్స్‌కో కార్యాలయ అకౌంట్స్ ఆఫీసర్ (ఏవో)గా ప్రసన్నాంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి కార్పోరేట్ కార్యాలయ ఏవోగా ఉన్న ఈయన చిత్తూరు ఏవోగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రాన్స్‌కో కార్యాలయ సిబ్బంది ఏవోకు స్వాగతం పలికారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

పాలసముద్రం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): పాలసముద్రం ఎంపీడీవోగా కృష్ణమహేష్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయనగరం జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. పాలసముద్రంలో పని చేసిన రామనాథరెడ్డి వైఎస్ఆర్‌కడప జిల్లాకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన కృష్ణమహేష్‌రెడ్డికి కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

హెల్మెట్ తప్పనిసరి

బంగారుపాళ్యం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్క ద్విచక్ర వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సీఐ శ్రీనివాసులు సూచించారు. సోమవారం టోల్‌ప్లాజా వద్ద హెల్మెట్ ధరించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ ధరించకపోతే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

దర్గాలో గార్మియా పండుగ

వెదురుకుప్పం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మసీదు వీధిలో ఉన్న మహబూబ్ సుభాని దర్గాలో గార్మియా పండుగను సోమవారం జరుపుకున్నారు. దర్గాలో జెండాను ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం చేశారు. దర్గా సభ్యులు హమీద్‌ఖాన్, పూలన్‌బాషా, జియావుద్దీన్, ఉస్మాన్, మున్నా ఫయాజ్, తాజు, గౌసి, రఫీ, సాబీర్, నౌషాద్, యాకూబ్ పాల్గొన్నారు.

గెస్టు లెక్చరర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

వెదురుకుప్పం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం ఆర్కేఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్ గెస్ట్ అధ్యాపకుడిగా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థి నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పి.స్వరూప సోమవారం తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 28వ తేదిలోపు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

పిచ్చి మొక్కల తొలగింపు

వెదురుకుప్పం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం ఆర్కేవీబీపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం ఉపాధ్యాయులు, స్థానికులు పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. హెచ్‌ఎం అరుణకుమారి ఆధ్వర్యంలో స్థానిక సోషల్ వర్కర్ జగదీష్ టీం పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

రాష్ట్రానికి మంచి రోజులు: టీడీపీ

గుడిపాల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిని పునఃప్రారంభించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పూజలు చేయడంతో ఇటు రాష్ట్రం, అటు రాజధాని రైతులు హర్షం వెలిబుచ్చారన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

నగరి, అక్టోబరు 21(ఆంధ్ర జ్యోతి): ఈనెల 26 నుంచి డిసెంబరు 26 తేదీ వరకు చేపట్టే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నగరి నియోజకవర్గంలో విజయవంతం చేయాలని రాష్ట్ర టీఎన్‌టీయూసీ కార్యదర్శి బాలాజీ పిలుపునిచ్చారు. నగరి టీడీపీ కార్యాలయంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు రమేష్ బాబు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర టీఎన్‌టీయూసీ కార్యదర్శి బాలాజీ, విజయపురం మండల అధ్యక్షుడు రమేష్‌రాజు మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో నగరి నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉండాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన టీడీపీ నాయకులు, ఇన్‌చార్జులు, కార్యకర్తలు తదితరులకు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలోనే నగరి నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ముందుండేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. నాయకులు గుణశేఖర్, సురేష్ నాయుడు, వెంకటేశ్వరరావు, అశోక్, శివకుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బాలాజీ

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

బంగారుపాళ్యం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జంబువారిపల్లె పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న మధును సోమవారం టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కమల్‌నాథ్ రెడ్డి, సర్పంచ్ అమరావతి సన్మానించారు. అలాగే ఇక్కడికి బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి గుణశేఖర్, వీఆర్వో గోవిందయ్యలను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి రూ.15 వేల విరాళం

నగరి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న మునేశ్వర స్వామి ఆలయానికి దాతలు రూ.15 వేలు విరాళంగా అందజేశారు. సోమవారం ఆలయ నిర్మాణ ప్రాంతానికి విచ్చేసిన వారు తమ విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు.

స్వర్ణోత్సవాల మహాసభలకు రండి

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పూతలపట్టులో నవంబరు 3, 4 తేదీల్లో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల్లో పాల్గొనాలని కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను యూటీఎఫ్ నాయకులు కోరారు. సోమవారం సాయంత్రం నాయకులు కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. మహాసభలకు హాజరవుతానని కలెక్టర్ హామీయిచ్చారు. కలెక్టర్‌ను కలిసినవారిలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సోమశేఖర్ నాయుడు, మణిగండన్, నాయకులు సరిత, సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

చిత్తూరు అర్బన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ద్వారా అందే అర్జీలను త్వరగా పరిష్కరించాలని సహాయ కమిషనర్ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం ఏడు అర్జీలు అందాయి.

నిత్యావసర వస్తువుల వేలం 4కు వాయిదా

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): స్మగ్లింగ్‌లో పట్టుపడ్డ నిత్యావసర వస్తువులను కలెక్టరేట్‌లో ఈనెల 23న నిర్వహించాల్సిన వేలాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసి, నవంబరు 4వ తేది మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు జేసి విద్యాధరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం: ఒకరి అరెస్టు

బంగారుపాళ్యం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని టేకుమంద గ్రామానికి చెందిన వెంకటాచలం ఇంటి వద్ద ఉన్న కర్ణాటకకు చెందిన 70 టెట్రా ప్యాకెట్లను స్వాధీన పరచుకుని, అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, సిబ్బంది అజ్గర్, రమేష్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

క్రైం న్యూస్


నిందితుడిని అరెస్టు చూపుతున్న సీఐ

ఆవు చోరీ కేసులో నలుగురి అరెస్టు

వెదురుకుప్పం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): ఆవును దొంగలించి, ఆపై చంపి ఆటోలో తరలించిన కేసులో నలుగురిని సోమవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు కార్వేటినగరం ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. వెదురుకుప్పం మండలం దిగువ గెరిగిడౌనకు చెందిన బి.హరిబాబు ఆవును దొంగలించుకెళ్లి చంపి ఆటోలో తరలించిన కేసును ఆదివారం నమోదు చేశారు. ఆ కేసులో నిందితులైన వడమాలపేట మండలం ఎస్వీఆర్‌పురం కాలనీకి చెందిన పోతిపోగు సూర్య, పట్లూరి తరుణ్, ఎగువ గూళూరుకు చెందిన లవకుమార్, హేమాద్రిలను సోమవారం కార్వేటినగరం మండలం సురేంద్రనగరం క్రాస్ వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరు గత నెలలో కూడా ఒక ఆవును దొంగలించి, గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మేసినట్లు చెప్పారు. వీరిని కోర్టులో హాజరుపరచగా రిమాండుకు ఆదేశించినట్లు చెప్పారు.


నలుగురిని అరెస్టు చూపిస్తున్న కార్వేటినగరం ఎస్ఐ

రాష్ట్రస్థాయి పోటీలకు పీఈఎస్ విద్యార్థుల ఎంపిక

యాదమరి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు మెసానికల్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ అండర్-17 పాఠశాలల పోటీల్లో పీఈఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సోమవారం నిర్వహించిన పోటీల్లో పీఈఎస్ పాఠశాల విద్యార్థులు యజ్ఞ, సాయి ప్రణీశ్వర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వై.వి.క్రిష్ణబాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 26, 27, 28 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా వాతేరులో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు.


యజ్ఞ, సాయి ప్రణీశ్వర్

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నగరి విద్యార్థి ఎంపిక

నగరి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీ పరిధిలోని పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి సంజయ్ రాష్ట్రస్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్యామలాదేవి తెలిపారు. చౌడేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచిన సంజయ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని సోమవారం ఉపాధ్యాయ బృందం అతడిని అభినందించింది. ఈనెల 27 నుంచి 29 వరకు కడప జిల్లా రాయచోటిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో సంజయ్ పాల్గొంటాడని హెచ్‌ఎం తెలిపారు.


సంజయ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పొలంలోనే మొలకెత్తిన ధాన్యం

- దిగులుపడుతున్న రైతు

ఐరాల, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావంతో గత నాలుగు వారం రోజులుగా ఐరాల మండలంలో కురిసిన వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మండలంలో సుమారు పది ఎకరాలకు పైగా వరి పంట నేల వాలింది. 35 యర్రంపల్లెకు చెందిన హేమంత్‌రెడ్డి ఎకరా పొలంలో వరి నాటాడు. అయితే తుఫాను కారణంలో చేతికి వచ్చిన పంట పూర్తిగా కిందకు వాలి నీట మునిగి పోయింది. దీంతో ధాన్యానికి మొలకలు వచ్చాయి. మిగిలిన పొలాన్ని అయినా దక్కించుకోవాలని రైతు కూలీలను పెట్టి పంటను కోయిస్తున్నాడు. పొలం దున్నకం నుంచి నారు, కలుపు తీయడం తదితర ఖర్చులు కలిపి ఆయనకు రూ.70 వేల వరకు ఖర్చు అయినట్లు తెలిపారు. తన పంట పూర్తిగా వర్షార్పణమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి తనకు ప్రభుత్వ నుంచినష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.


మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతున్న రైతు హేమంత్‌రెడ్డి